★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు
RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 6 సంచిక : 14,15 & 16 ఎడిటర్ : వై.కనకరాజు 2012 మే 1&2 జూన్ 1-15 పేజీలు : 12 ₹ : 10




గర్వం పోయేది జ్ఞానంతోటే - కందాడై రామానుజా చార్యులు ప్రముఖ హైందవ పండితులు



మనం అడుక్కోడానికి చేయిచాపకూడదు. ఇవ్వడానికే చేయి చాపాలి - సామ్యూల్ ఆర్. పట్నా, హైద్రాబాద్



శత్రువుని కొట్టాలంటే చెయ్యే ఎత్తనక్కర్లేదు. వాడికి అందనంత ఎత్తు ఎదిగితే చాలు. -మంచుమనోజ్, ఝుమ్మందినాదం చిత్రంలో




'మెస్సీయా' అనుపదానికి మారు రూపమే 'అభిషిక్తుడు' లేక 'క్రీస్తు'. సుమారు 2వేల సంవత్సరాలకు పూర్వము ఇశ్రాయేలు ప్రజలు బానిసత్వంలో ఉంటూ జీవనపరమైన ఇబ్బందులు ఎన్నో ఎదుర్కొనేవారని చరిత్రను పరిశీలిస్తే అర్థమవుతుంది. ప్రభువైన యేసుక్రీస్తు జన్మించక మునుపు ప్రవక్తల లేఖనాలను నమ్మిన ఇశ్రాయేలీయులు మెస్సీయా (అభిషిక్తుడు) కొరకు ఎదురుచూసేవారని 2లో..

## ఘాటు పెంచిన కిరణ్!



ఉప ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి కిరణ్ ప్రతిపక్షాలను విమర్శించుటలో కాస్త ఘాటు పెంచారు. తన ధోరణికి భిన్నంగా ముఖ్యమంత్రి వెళ్లుట క్యాడరులోను, కార్యకర్తల్లోను ఉత్తేజాన్ని నింపుతుందని భావిస్తున్నారు. ఉప ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కిరణ్, పిసిసి చీఫ్ బొత్స, రాజ్యసభ సభ్యులు చిరంజీవి ప్రచారాల్లో తలమునకలై యున్నారు. ఉప ఎన్నికల ఫలితాలు రాబోవు రోజుల్లో రాష్ట్రాన్ని ప్రభావితం చేయుట తథ్యమంటున్నారు విశ్లేషకులు.

## జైలు'పాల్'



ప్రజాశాంతి పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తానన్న రోజే డేవిడ్‌రాజ్ హత్యకు కే.ఎ.పాలే సూత్రధారని పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపారు.

## అది చెప్పరు! ఇది ఒప్పరు?!



వేలకోట్ల రూపాయులెలా వచ్చాయన్నదానికి జగన్ జవాబు చెప్పరు! అక్రమంగా ఆస్తులు సంపాదించారన్నదానికి ఒప్పరు!! ఇది తేలేదెన్నడో? ప్రజలకు అన్నీ తెలిసేదెప్పుడో?!



అబద్ధాలాడుట రాజశేఖరరెడ్డికి, జగన్‌కే చెల్లు : వర్ల రామయ్య 10




కోర్టు ప్రాంగణాల్లో ఫోటోలు తీయడం నిషిద్ధం 11

గులకరాళ్లతో గ్రహశకలాలు దూరం! 8

NORTH EAST WEST SOUTH



మనస్ఫూర్తిగా పనిచేయని వారు జీవితంలో విజయాన్ని సాధించలేరు - అబ్దుల్ కలాం.

## దేవుని చట్టానికి ఎవరూ అతీతులు కారు... కాలేరు!

❑ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై 'ఆధ్యాత్మిక విశ్లేషణ' 11




అగ్ని బాధితులకు అండగా... క్రైస్ట్స్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ 10



ఎ.ఆర్. స్టీవెన్‌సన్ డ్యాన్సులు 7





బ్రదర్ వై. కనకరాజు, సిస్టర్ మంగమ్మ

బైబిలుపై క్రైస్తవ, క్రైస్తవేతర మరియు ఇస్లాం బోధకుల ప్రశ్నలకు, సందేహాలకు అనితరసాధ్యంగా, తిరిగి ప్రశ్నించలేని రీతిన సమాధానాలిస్తూ, మా అభిమానానికి పాత్రులైన 'క్రైస్తవనాడు' ఎడిటర్


బ్రదర్ వై. కనకరాజు గార్కి

28వ పెండ్లిరోజ శుభాకాంక్షలు

(10-05-2012)

- 'క్రైస్తవనాడు' పాఠకులు, కాపర్లు, హితులు మరియు స్నేహితులు

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటిపేజీ తరువాయి...)*

చరిత్ర తెలుపుతుంది. 'అభిషిక్తుడు' రావాలని, ఆయన వస్తే తమ కష్టాలు తీరుతాయని నమ్మకం కలిగి వారు జీవించేవారు. 'అభిషిక్తుడు' ఇశ్రాయేలీయుల విరోధులపై జయించి వారిని బానిసత్వం నుండి విడిపించి స్వతంత్రులునుగా చేస్తాడని ప్రగాఢ విశ్వాసం కలిగి ఉండేవారు. అటువంటి నిరీక్షణ కలిగిన రోజుల్లో ప్రభువైన యేసుక్రీస్తు జన్మించారు. ఆయన పుట్టక ముందే దేవదూతచే స్వప్నమందు మరియ భర్తయైన యోసేపునకు ఆయన జన్మయొక్క పరమార్థం బోధింపబడినట్లు లేఖనాల యందు చూస్తాం.

**★ అతడు ఆ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై- దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుట భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది; ఆమె ఒక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.**

ఇశ్రాయేలీయులు లేఖనాలను సరిగా పరిశోధింపని వారుగా ఉన్నారని మనకు సుళువుగా తెలుస్తుంది. **దేవోక్తులు యూదుల పరము చేయబడెను** అని లేఖనం చెబుతున్నా వాటిని వారు గ్రహింపలేకపోవుటచే ప్రభువైన యేసుక్రీస్తును లోకానికి వచ్చిన 'అభిషిక్తుని'గా వారు గుర్తించలేకపోయారు. ఆ సంగతి బైబిల్లో స్పష్టంగా మనకు తెలుస్తుంది. దేవదూత స్వప్నమందు ఆయునకు 'యేసు' అని పేరుపెడ్తారని చెప్పినట్లు చూస్తాం. యేసు అనుమాటకు అర్థంకూడా ఖచ్చితంగా అక్కడే వ్రాయబడింది. తన ప్రజలను వారి 'పాపములనుండి' రక్షించును అని దూతచే చెప్పబడింది. కానీ ఇశ్రాయేలీయులు శారీరకంగా బానిసత్వం నుండి విడిపించు రాజు పుడ్తారని లేఖనాన్ని అపార్థం చేసుకున్నట్లు తెలుస్తుంది. యేసు మనస్సులను, హృదయాలను పాపమనే బానిసత్వం నుండి విడిపించు 'అభిషిక్తుడని' నేడు మనం అర్థం చేసుకొంటున్నాం. ఈ సంగతి ఆనాడు వారర్థం చేసుకోలేకపోయారు. ప్రజలను పాపాల నుండి ఆయనే రక్షించునని వాక్య ఎరుగకయే పొరబడ్డారు. యేసు వారి కొరకు మాత్రమే కాదు సర్వలోక ప్రజల పాపాల కొరకు తన పరిశుద్ధ రక్తాన్ని చిందించినట్లును బైబిల్లో స్పష్టంగా ఉంది. లోక పాపాలను మోసికొనుపోవు దేవునిగొర్రెపిల్లగా ప్రభువైన యేసుక్రీస్తును లేఖనాలు స్పష్టపరుస్తున్నాయి. అందునుబట్టి క్రీస్తును పాపాలపై జయం పొందిన 'జయశాలి'గా గుర్తించాలి. అంతేగాని లోకరాజులతో శారీరకంగా యుద్ధం చేసి రాజ్యాన్ని స్థాపించి పరిపాలించు రాజుగా బైబిలందెక్కడను ప్రభువుని గూర్చి వ్రాయబడలేదు. శారీరకంగా ఎంతటి ప్రసిద్ధిపొందిన రాజులైనా పాలించేది కొంతకాలమే గదా. యేసుని అదే గాటిన కడితే ఎలా? ఆయన పరిపాలన మొదటి శతాబ్దంలోనే అంతమై యుండేదన్నది వాస్తవదూరం కాదు. అలా జరుగుట లేఖనాల నెరవేర్పు కాదు. ఆయన రాజ్యం అంతం లేనిదని ప్రవచనం వ్రాయబడింది. అభిషిక్తుడైన యేసు యుగయుగములు పరిపాలనగావిస్తారని యేసుక్రీస్తు పుట్టుకకు పూర్వమే ఆయనగూర్చి వ్రాయబడింది. ఆ నెరవేర్పు ఆయన జన్మించి, పరిశుద్ధునిగా జీవించి, పరిశుద్ధతతో కూడిన తన రక్తాన్ని చిందించుట వలన నెరవేరింది. ఆనాడు ఆయన స్థాపించిన రక్షణ పూర్వక ప్రేమ సామ్రాజ్యం ఏనాటికైనా వర్థిల్లుతూనే ఉంటుంది. ఇది లేఖన సత్యం. లేఖనాన్ని చూద్దాం.

**★ ఆ రాజులకాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దానిపొందిన వారికి గాక మరెవరికినీ చెందదు.... అది యుగయుగముల పర్యంతము నిలుచును.**

దేవుని వాగ్దాన పూర్వక పై ప్రవచనం మన ప్రభువైన యేసుక్రీస్తులో నెరవేరినట్లు మనం లేఖనాలయందు తెలుసుకుంటున్నాం. ఆనాడు ప్రభువు స్థాపించిన ప్రేమ సామ్రాజ్యం ఆనాటినుండి నేటివరకు అప్రతిహతంగా కొనసాగుతున్నట్లు మనకు స్పష్టంగా కనబడుతుంది. ప్రభువు స్థాపించిన రాజ్యం ఏమిటని మనమాలోచిస్తే...

**★ నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు; నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురుగాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను.**

బైబిల్లో దానియేలు గ్రంథమందున్న వచన నెరవేర్పు మనకు పైవచనంలో ప్రభువు పలికిన మాటలనుబట్టి నెరవేరినట్లు కనబడుతుంది. ఆ రాజ్యములో పాలివారముగా ఉండునట్లు పిలువబడినవారే క్రైస్తవులు. అనగా క్రీస్తునామాన్ని ధరించుకున్నవారని అర్థం. దానియేలునందున్న లేఖనంలో ఆ రాజ్యము పొందిన వారికి గాని మరెవరికిని చెందదని చెప్పబడుటవలన క్రీస్తురాజ్యం క్రైస్తవులకే చెందుతుందనేది లేఖనదూరం కాదు. ప్రభువువింకను సెలవిస్తూ **సత్యసంబంధియైన ప్రతివాడును నామాట వినుననెను.** సత్యసంబంధి అవుటెట్లు అని మనం గ్రహించుకోవాలంటే **★ నీవాక్యమే సత్యము.** దేవుని వాక్యమును సత్యమని ప్రభువు ప్రకటించుటచే ఆ వాక్యము బైబిలుగా మనకనుగ్రహింపబడినదిగా తలచి మనము ఘనపరుస్తున్నాము. పై కారాణాలవల్ల మనం క్రైస్తవులుగా జీవిస్తూ ప్రభువును 'అభిషిక్తునిగా 'కీర్తిస్తున్నాం. ఆ రాజ్యానికి రాజుగా 'అభిషిక్తుడైన' ప్రభువును మహిమ పరుస్తున్నాం. క్రైస్తవులముగా ఆయన రాజ్యంలో పాలివారంగా ఉంటున్నాం. ఆయన రాజ్యం పరలోక సంబధమైనదని మనం నిత్యం గుర్తుంచుకోవాలి. ఈ లోకాశలను విసర్జించాలి. మంచి పౌరులంగా అందరికి ఆదర్శప్రాయులమై మనల్ని మనమే కనబర్చుకొవాలి. అది చూచిన అనేకులు మన గురించి సాక్ష్యమివ్వాలి.

మన కుటుంబాలలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియునట్లు మనకున్నంతలోనే ప్రయత్నించాలి. ప్రజలలో శాంతి సమాధానాలను సహోదర భావాలను పెంచి పోషించుటకు మనవంతు కృషి మనం చేయాలి. దేశ సార్వభౌమత్వాన్ని నిలుపుటలో మనం నిత్యం జాగరూకత కలిగియుండాలి. దేశం అలా ఉంటే ఆశీర్వదింప బడుతుందనేది లేఖన సాక్ష్యం. అనేక దేశాలకు ఇటువంటి విషయాలలో మన దేశమే మార్గదర్శకం కావాలని ప్రభువును వేడుదాం.

**గమనిక: ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

**'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.**

## జగన్ క్రైస్తవుడా? కాదా? ఇదీ అనేకుల సందేహం!

వివరణ వచ్చే సంచికల్లో...

### తమను తామే శాపగ్రస్తులుగా చేసుకొనువారుంటారా?!

**ప్రపంచంలో ఎవరైనా ఆశీర్వాదంగానే ఉండాలనుకుంటారు. ఎవరూ శాపాలను పొందాలనుకోరు తద్వారా కష్టాలను కొనితెచ్చుకోరు. శాపం వస్తుందని వింటేనే చాలు భయపడిపోతారు. అందుకు దూరంగా పారిపోవడానికి ప్రయత్నిస్తారు. తప్పించుకొనే మార్గాలను వెదకుతారు. అందుకెంత ఖర్చైనా చేస్తారు. ఏ చోటకైనా వెళ్లుటకుగాని, అక్కడ అనూహ్యమైన ఖర్చులున్నాయని తెలిసినా వెనకాడరు, వెనుదీయరు. అంతేగాని తమజీవితమెందుకు అలా అయిందో గమనించుకోరు. దాన్నిక్కారణం వారు తమను తామే శాపగ్రస్తులుగా చేసుకుంటున్నారన్నది వారెరుగకపోవుటయే అంటుంది బైబిల్!** *(వివరణ వచ్చేసంచికల్లో...)*

# వెలుగు..!

**యేసు చెప్పెను : నేను లోకమునకు వెలుగును, రక్షణయైయున్నాను.**

లోకానికి వెలుగు, అన్నారు అయితే లోకము చీకటిమయమా? అవును గాఢాంధకారమే. ఎందుకనగా అగాధ జలములపై దేవుని ఆత్మమాత్రం అల్లాడుచుండెను. అప్పుడే దేవుడు వెలుగు కమ్మనెను. మనుషులను దేవుడు సృష్టింపకమునుపే వెలుగు కల్గింది. ఆవాక్కే దైవవాక్కు. ఆయనే దేవుడు (జనక సుతాత్మలు). కనుక ఆయన లోకమునకు వెలుగైయున్నాడు.

మానవులను దైవం తన స్వరూపం, దివ్య స్వరూపము, దేవత్వం ఉట్టిపడే వారిగా సృజించెను. తన ఊపిరిజోసి సృజించిన (తన బిడ్డలు)గ సృజించెను. కానీ వారు ఆ దివ్యస్వరూపము (తేజోస్వరూపము) నిత్యవెలుగును, నిత్యజీవమును పోగొట్టుకుని మరణాంధకారంలో ప్రవేశించారు (పాపముచేసి). మరణము చీకటిలో ఉంటుంది (నరకం). అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు నిత్యముండును. ఆదిలో నుండిన తన తేజోమయాన్ని దైవత్వాన్ని (జగతుత్పత్తికి ముందే ఉన్న) త్రిత్వంలో కొమరునిగ మరల ఆ వెలుగు లోకములోనికి వచ్చి పాపాన్ని పారద్రోలి మరణాన్ని జయించి (చీకటిని) తరిమి మరల మానవులను రక్షించి తన నిత్యవెలుగులోనికి మనలను నడిపించారు. అదే రక్షణ ఈ రక్షణ. ఈ రక్షణ మానవులకు యేసుక్రీస్తు వలన సంభవించినది.

ఇంతగొప్ప రక్షణను (వెలుగు) మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఎలా? మరణపు చీకట్లను తప్పించుకోగలం. అవి నిత్యముండునవి. మనుష్యునికి ఒక్కమారే వెలుగు సంభవిస్తుంది. అది నిర్లక్ష్యంచేస్తే మరి దేవుడు మరలా మనలను రక్షించే అవకాశం లేదు. ఒకే సారి మానవులందరు మృతిపొందుదురు. ప్రపంచ ప్రళయదినమున అదే ఆత్మదినము రెండవమారు ప్రత్యక్షమయినప్పుడు ఆ దివ్య జ్యోతి దర్శనమిస్తుంది. అయనే క్రీస్తు. ఆయనను నమ్మినవారు మరల ఆయనతో కూడా నిత్యవెలుగులో ప్రవేశిస్తారు. అక్కడ సూర్యకాంతి అక్కరలేదు, దీపకాంతి అవసరంలేదు గొఱ్ఱెపిల్ల యేసుక్రీస్తు ప్రకాశమానమైన వెలుగు. నీ మార్గముల మీద వెలుగు ప్రకాశించును. యోబు 22:23.



**సహోదరి వివేకవతి. జో**
విజయనగరం

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక :14,15 &16 2012 మే 1&2 జూన్ 1-15



# మంచి ఫలాలు ఫలించాలి

లోకంలో ప్రతి వ్యక్తి మంచిఫలాలనే తన బ్రతుకులో కనబర్చాలి. అందుకు విరుద్ధంగా అనేకులు విష ఫలాలనే లోకానికందిస్తున్నారు. అందుక్కారణం వారు అట్టి వారగుటయే! మంచి ఫలము అనేక మంచి విత్తనాలిస్తుంది. తద్వారా మంచి ఫలాలిచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. చెడు ఫలము అదే లక్షణం కలిగుంటుంది. కాబట్టి చెడు విస్తరించకుండేట్లు జాగ్రత్తపడాలి. లేకుంటే లోకం నాశనం వైపు వేగంగా వెళ్తుంది. ఇప్పటికే చరిత్రలో ఎందరి గురించో వ్రాయబడింది. కొందర్ని మన తరమూ ఎరుగుదుము. చెడు ఫలమైన ఒక వ్యక్తే ఎంతో వినాశనం కల్గిస్తే మరి వారి సంఖ్య ఎక్కువైతే? అమ్మో, ఆ సంగతి తలంచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తుందెవరికైనా. కాబట్టి చెడు ఫలం వంటి వ్యక్తులు లోకానికి కల్గించిన నష్టాన్ని, కష్టాన్ని మనం మరచి, మంచి ఫలాలు ఫలించే వారిగా మనమంతా ముమ్ముందుకు సాగాలి. అపుడే లోకానికి శాంతి, సమాధానము వస్తుంది. శాంతి, సమాధానాలు రావాలంటే ముందుగా మనలోనే ఆ మార్పు కన్పడాలి. ఆ మార్పే కుటుంభీకుల్లో ప్రతిఫలిస్తుంది. తద్వారా విశ్వానికి శాంతి, సమాధానాలు దానంతటవే వస్తాయి. అందుకోసం అనవసర ఖర్చులతో కూడుకున్న ఏ కార్యమూ అక్కర్లేదు. తలిదండ్రులు దైవభక్తి కలిగుండి, దైవచిత్తాన్ని నిరంతరం ఎరుగుతుండాలి. తామెరిగిన దాన్ని ఆచరణలో చూపాలి. అదే బిడ్డలకు మాదిరి కావాలి. అలాంటి పెంపకంలో పెరిగిన ఏ బిడ్డా చెడు ఫలం కానేరదు. తలిదండ్రులకు క్షోభ మిగల్చదు. అట్టి కుటుంబాలే ఈ లోకంలో సుఖసంతోషానందాలను అనుభవిస్తాయి. తమకున్నదాంతోనే సంతృప్తి చెందుటే తమ సంతోషానికి కారణమని లోకానికి ఎలుగెత్తి చాటుతాయి. మన ప్రభువైన యేసుక్రీస్తు లోకానికిచ్చిన వాక్యమైన బైబిలు సారాంశమిదే. దాన్నే ఆయన తన బ్రతుకుకాలంలో ఆచరణలో చూపారు. ఎవరెలా ఫలిస్తున్నారో సులువుగా తెలుసుకొనేందుకు వారు ఫలించిన ఫలాలను చూడాలని యేసు మనకు నాడే చెప్పారు.

**★ మంచి చెట్టు 'కాని ఫలములు' ఫలింపనేరదు. పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలింపనేరదు. మంచి ఫలములు ఫలింపని ప్రతిచెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు 'వారి ఫలములవలన' వారిని తెలిసికొందురు (మత్త 7:18,19,20)**

**కృతజ్ఞత స్తుతి..** మా వివాహ జీవితంలో మరో సంవత్సరాన్ని దయచేసిన 'దేవునికి స్తోత్రము'. ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవుని వాగ్దానాన్నిబట్టి మరిన్ని మంచి ఫలములు ఫలించాలనే ఆశతో ఉన్నాం. 'క్రైస్తవనాడు' కొరకు మీ కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకోమని కోరుతూ... మాకిట్టి స్థితినిచ్చిన.... 'దేవునికి స్తోత్రము'

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్ధించుడి"

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ : దేవుని మాట x సైన్స్ : శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అలాగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు

## మరణాంతరం..? ఇక లేరు! వెళ్లి 'పోయారు' ?!

(గతసంచిక తరువాయి...)

**నాస్తికుల జవాబు :** స్వర్గమూ లేదు, నరకమూ లేదు. దేవుడూ లేడు, దెయ్యమూ లేదు. అంతా వారి భ్రమ అని ఆస్తికులను విమర్శిస్తారు. మనిషి చనిపోయిన తర్వాత ఎక్కడికీ వెళ్లడు. మట్టిలో కలిసిపోతాడు. అంతకన్నా ఇంకేం ఉండదంటారు. ఒకవేళ ఆస్తికులు అన్నదే నిజమైతే, చనిపోయిన తర్వాత నరకానికో స్వర్గానికో వెళ్లినట్లయితే, భూమ్మీద మొదటి మానవుడి నుండి ఇప్పటివరకు చనిపోయినవారితో అవి హౌస్‌ఫుల్ అయిపోవాలి! సినిమా హౌస్‌ఫుల్ అయిపోతే తిరిగి ఇంటికి వెళ్లిపోయినట్లు నరకమో లేక స్వర్గమో హౌస్‌ఫుల్ అయిపోతే చనిపోయినవారు తిరిగి భూమ్మీదకు వచ్చేయాలిగదా? కాని ఇప్పటివరకు అటువంటిది జరగలేదు. **కాని చనిపోయినవారి కుటుంబీకులు 'స్వర్గస్తులైరి' అని ప్రచారం చేస్తారు. వీరేదో వారిని స్వర్గంలో చూసినట్లు.** ఇటువంటివి ఎప్పటినుండో ఆచారంగా వచ్చి నేటికీ కొనసాగుతున్నాయి. అంతే గాని స్వర్గమూ లేదు. నరకమూ లేదు. మనిషి చనిపోయిన తర్వాత ఈ మట్టిలో కలిసి పోవాల్సిందే లేక కాల్చబడాల్సిందే. ఇదీ నాస్తికుల వాదన.

**ఇక మన వాదన :** ఎవరు చెప్పినది వారికి నిజమన్పించొచ్చు. కాని అవే సరైన జవాబులంటే క్రైస్తవులమైన మనం నమ్మలేం. వారు వారి వాదనలు చెప్పారే గాని విషయం అసంపూర్తిగానే ఉందని క్రైస్తవులకన్పిస్తుంది. ఎవరేంచెప్పినా, చెప్పుకున్నా దానికి సరైన జవాబు బైబిల్లో దేవుడు చెప్పారు. ఆ సంగతి మనం బైబిల్లో వాక్యరూపాన చూడగలం. మన జీవితాలకు వాక్యమైన యేసుక్రీస్తే మార్గదర్శి. మనుష్యులు వారికి తోచింది చెప్తారు. గాని దేవుడు యథార్థం చెబుతారు.

నేడు లోకం ఎరిగిన ఎన్నో సంగతులను ముందుగానే బైబిల్‌నందు వ్రాయించిన దేవుని కలిగియున్నాం. ఇక వివరణలోకి వెళ్దాం...

ఈ సృష్టిలో ఉన్న ప్రతి వస్తువూ దానంతటదే కలుగలేదన్నది వాస్తవం. ఇది తప్పనుటకు ఎవరూ ముందుకురారు. ప్రతి దానికి ఒక క్రమపద్ధతి ఉందని, దిశానిర్దేశాలు ఉన్నాయని సృష్టిని చూస్తే అర్ధమౌతుంది. కాబట్టే శాస్త్రవేత్తలు, నాస్తికులు ఈ సృష్టిని గూర్చి కచ్చితమైన లెక్కలు కట్టగలుతున్నారు. సృష్టిలో జరిగే మార్పులను గ్రహించగలుగుతున్నారు. ఏదో తెలియని శక్తి ఈ సృష్టిని కచ్చితమైన పద్ధతిన నడిపిస్తుందని ఒప్పుకున్నవారూ ఉన్నారు. ఆ శక్తినే ఆస్తికులు దేవుడు అని అంటున్నారు. ఇక బైబిల్లోనైతే మరింత దృఢంగా దేవుడు ఈ సృష్టిని చేసారని వ్రాయించారు. క్రైస్తవులమైన మనం దానిని నమ్ముతున్నాం.

దేవుడు ఏ విషయాన్నైనా చాలా సులువుగా ఒక్కమాటలోనే చెబుతారు. ఆ మాటలో అనేక విషయాలు మిలితమై ఉంటాయి. అది గ్రహించి దేవుడు చెప్పిన మాటను గూర్చి ఆలోచించినట్లయితే సర్వం అవగతమౌతుంది. అదే విధంగా మరణించిన వ్యక్తి ఎక్కడకి వెళ్తున్నాడో తెలిపే దేవుని మాట...

**★ నీవు మనుష్యులను మంటికి మార్చుచున్నావు. నరులారా, తిరిగిరండని నీవు సెలవిచ్చుచున్నావు.**

ఆయనే మనుష్యులను మంటికి మారుస్తున్నారని ఓ భక్తునిద్వారా దేవుడు వ్రాయించిందే పై లేఖనం. ఎందుకలా మారుస్తున్నారని ఆలోచిస్తే.... దేవుడు నరులను పిలుస్తున్నారని తెలియజేస్తుందామాటే. పిల్లలు బయటకు వెళ్లినప్పుడు తల్లిదండ్రుల ప్రేమతో ఆ పిల్లలను తొందరగా వచ్చేయండి అని అనుట మనకు తెలుసు. **అలాగే దేవుడు తన ప్రేమని కన్పరచుటకు నరులను 'తిరిగి రండని' పిలుస్తున్నారు. ఆ పిలుపే మనుష్యుల మరణానికి హేతువయింది.** చూచారా! దేవునికి మనుష్యులమీద ఎంత ప్రేమ ఉందో..! ఒక్క వాక్యంలో ఎంత అర్ధముందో గ్రహించారుగా! ఇటువంటివి బైబిలులో అనేకం కలవు. మనిషి ఎప్పటికీ ఒంటరివాడు కాడు. మనిషికి దేవుడు ఎప్పుడూ తోడు ఉంటారు. అందుకు చేయాల్సింది ఆయన చిత్తానుసారంగా జీవించటమే. మనమంతా దైవచిత్తానుసారంగానే జీవిస్తూ దేవుని మహిమను ప్రతిబింభించేవారిగానే ఉండాలి. 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

**Head Office :** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
**Branches : MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.



**బద్దా అలెగ్జాండర్**

**11-08-1922 - 12-05-1986**

# జ్ఞాపకార్థ కూడిక

**మే 12, విశాఖపట్నం :** రూరల్ ఇవాంజిలికల్ క్రూసేడ్ వ్యవస్థాపకులు బద్దా అలెగ్జాండర్ జ్ఞాపకార్థకూడికను వారి కుటుంబీకులు విశాఖలోగల ఆరిలోవ ప్రాంతంలో బెతస్థ చర్చినందు జరిపారు. ఈ కూడికలో వారి కుటుంబీకులే గాక వారి పరిచయస్థులైన కాపర్లు విశ్వాసులు పాల్గొన్నారు. బద్దా అలెగ్జాండర్ కుమారుడు లాజరస్ విశాఖ సిటీలోను, దేవరాపల్లి పరిసర ప్రాంతాల్లోను కాపరిగా పరిచర్య చేస్తున్నారు. మరో కుమారుడు గోల్డెన్ ఆరిలోవలో బెతస్థ చర్చి కాపరిగా పరిచర్య చేస్తున్నారు.

# నిబంధనల తారతమ్యపోలికలు

బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల
చీపురుపల్లి

**మంచి మనుగడకు మార్గం**

ఒకే చిత్రకారునిచే రూపొందించబడిన రెండు వేర్వేరు దృశ్యాలు కొన్ని పోలికలు కలిగియున్నట్లే దేవుని నిబంధనలు రెండును పలు విధముల సారూప్యత కలిగియున్నవి. నరహత్య, వ్యభిచరించుట వంటివి నేరమని ఉభయనిబంధనలు తెలుపుచున్నవి. మనము దేవుని ప్రేమించవలెనని, ఆయనకు విధేయులై యుండవలెనని యింకను యితరులను కూడ ప్రేమించవలెననియు సదరు నిబంధనలు రెండును చెప్పుచునే యున్నవి. అయినను వీటి మధ్య అనేక వ్యత్యాసములున్నవి.

పాత నిబంధనను ఇశ్రాయేలు జనాంగముతో దేవుని ఒడంబడిక (ద్వితీయోప 5:1-4 & ఎఫెసీ 2:11-13)గా గుర్తించగలము. నూతన నిబంధన (New Testament) అన్ని జాతుల ప్రజలతో దేవుడు సమ్మతించిన ఒప్పందము (మార్కు 16:15,16 & గలతీ 3:28). మొదటిది ప్రవక్తయైన మోషే ద్వారా అనుగ్రహింపబడగా (గలతీ 3:19 & యోహాను 1:7), రెండవ దాని మధ్యవర్తి దైవసుతుడైన క్రీస్తుయేసు (హెబ్రీ 9:15). ఒకటి జంతువుల రక్తముతోను (నిర్గమ 24:1-8) మరియెకటి దేవుని ఏకైక కుమారుని రక్తసమర్పణముతోను (యోహాను 3:16, లూకా 22:20 & హెబ్రీ 9:15-26) నియమించబడినది.

యేసుని సిలువ మరణముతో పాత నిబంధన ముగియగా లేదా, కొట్టివేయబడగా (కొలస్సీ 2:15 & గలతీ 3:24,25) ఆయన మరణించి తిరిగిలేచిన పిదప క్రొత్త నిబంధన అమలు కాబడినది (హెబ్రీ 9:15-17). యూదులు దాస్యమను కాడి (పాత నిబంధన) క్రింద చిక్కు కొనిరి గాని ( గలతీ 5:1-3 & అపో.కా. 15:10) అన్ని జాతులకు క్రొత్త నిబంధన స్వాతంత్ర్యము నిచ్చు పరిపూర్ణమైదిగా మారినది (యాకోబు 1:25, రోమా 1:16 & మత్తయి 28:19). పాత నిబంధన ప్రకారము ఇశ్రాయేలీయులు ఒక ప్రత్యక్ష గుడారమును, తరువాత భౌతిక పరమైన వస్తుగణముతో రూపించబడిన ఒక దేవాలయమును కలిగియుండిరి (నిర్గమ 36-40 & 1 రాజులు 6-7). నూతన నిబందన ప్రకారము క్రైస్తవులు సంఘమను ఒక ఆత్మీయ దేవాలయముగాను, క్రీస్తను పునాదిపై రాళ్లుగాను కట్టబడినారు (1కొరింథీ 3:11,16,17 & 1 పేతురు 2:9,10).

పాతనిబంధన ఆచరణలో అనేక పవిత్ర దినములు, బలులు మరియు విందులతో కూడిన పండుగలు కలిగియుండుటయే గాక ఇశ్రాయేలీయులు తరచు ఒకే పట్టణములో కూడుకొనెడివారు (లేవీ 23 అ॥, నిర్గమ 34:24 & ద్వితీయోప 12:1-11, 26,27). ప్రపంచమంతటను క్రైస్తవులు వారంలోమొదటి దినమున (హెబ్రీ 10:25, మత్తయి 18:20, అపో.కా. 20:7, మార్కు 16:9-11, 1 పేతురు 1:13, రోమా 3:24-26, అపో.కా. 25 అధ్యా., 1 కొరింథీ 16:1-3, ప్రకట 1:10 & హెబ్రీ 1:1-3) ఆయా ప్రదేశములలో స్థానిక సంఘములుగ దేవుని ఆరాధించుటకు కూడుచోట్ల క్రీస్తు మరణ జ్ఞాపకార్థమై చేయు ప్రభురాత్రి భోజన సంస్కారము క్రొత్తనిబంధనకు చెందియుండును (యోహాను 4:21-24, అపో.కా. 20:7, 1కోరింథీ 11:17-26 & 16:2). ఇంకను దర్మశాస్త్రము చెప్పువాటిలో ఆర్జనలోనుండి దశమ భాగములు సమర్పించుట, జంతు, దహన బలులర్పించుట మరియు ఆరాధనలో వాయిద్య సంగీతములుండుటను (లేవీ 3-7, 27:30 & 16 :12) గూర్చి క్రొత్త నిబంధన సమర్పించుట లేదు గాని కీర్తించుట (పాడుట), ప్రార్థించుట, బోధించుట, ఉపదేశించుట, ప్రభురాత్రి భోజన సంస్కారము మరియు సభ్యులందరు వారి మనస్సులో నిశ్చయించుకొనిన ప్రకారము (వర్థిల్లిన కొలది) కానుకలిచ్చుట అనువాటిని గూర్చి వివరించు చునేయున్నది (ఎఫెసీ 5:19, 1 కొరింథీ 14:15,16; 16:12, 2కొరింథీ 9:7 & అపో. కా. 20:7). ఇశ్రాయేలీయులలో ఒక తెగనుండి మాత్రమే యాజకులగుటకు పాత నిబంధన అనుమతించును నిర్గమ 28:1, సంఖ్యా 3:1-10 & హెబ్రీ 7:5) గాని నూతన నిబంధన ప్రకారము ప్రత్యేకించబడిన జాతినుండి యాజకత్వము లేదు గాని యేసుక్రీస్తే ప్రధాన యాజకుడు (హెబ్రీ 3:1,4,14-16) కాగా క్రైస్తవులందరును యాజకులే (1 పేతురు 2:5,9 & ప్రకటన 1:6).

ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయుల నివాసస్థలముగా ఫలించు కనాను (నిర్గమ 6:4 & 1 రాజులు 8:56)ను వాగ్ధాన భూమి చేయగా క్రొత్తనిబంధన విశ్వాసులుగా మిగులు క్రైస్తవులందరకు పరలోకరాజ్యము ఒక శాశ్వతమైన వారసత్వపు ఆస్తిగా వాగ్ధానము చేసియున్నది (యోహాను 14:2, 1పేతురు 1:4 & ప్రకటన 2:10)

# మే...నాడు! History... 'MAY'!

**01 మే**

- క్రీ.శ. 1930లో ఆక్స్‌ఫర్డ్ (ఇంగ్లాండ్)కు చెందిన చిన్నారి వెనీషియా సూచన మేరకు ప్లూటోకు ఆ పేరు అధికారంగా పెట్టారు.
- క్రీ.శ. 1931లో అప్పటికి ప్రపంచంలోనే అతి ఎత్తైన కట్టడంగా పేరొందిన 'ఎంపైర్ స్టేట్ బిల్డింగ్' ప్రారంభం.
- క్రీ.శ. 1960లో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ఏర్పాటు.
- క్రీ.శ. 1956లో జోనాస్‌సాక్ బృందం అభివృద్ధి చేసిన పోలియో మందు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

**02 మే**

- క్రీ.శ. 1952లో ప్రపంచపు మొట్టమొదటి జెట్ ఎయిర్ లైనర్ 'డి హ్యావిల్లాండ్ కోమెట్' లండన్ నుంచి జొహెన్నస్‌బర్గ్ (దక్షిణాఫ్రికా)కు పయనమైది.
- క్రీ.శ. 1968లో పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ (ప్రజా భవిష్య నిధి) బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది.
- క్రీ.శ. 1997లో టోనీబ్లెయిర్ బ్రిటన్ ప్రధానిగా ఎన్నికయ్యాడు. 185ఏళ్ల బ్రిటన్ పార్లమెంట్ చరిత్రలో అత్యంత పిన్నవయస్సు(44)లో ప్రధాని అయిన వ్యక్తి బ్లెయిర్.

**03 మే**

- క్రీ.శ. 1939లో ఆక్సిజన్ సిలిండర్ల సాయం లేకుండా 'ఫూ దోర్జీ' అనే భారతీయుడు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించాడు.

**04 మే**

- క్రీ.శ. 1865లో హత్యకు గురైన మూడువారాల తర్వాత అబ్రహాంలింకన్ భౌతికకాయాన్ని ఖననం చేసారు.

**08 మే**

- క్రీ.శ. 1866లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గోపాలకృష్ణ గోఖలే జన్మించారు.
- క్రీ.శ. 1986లో ఎవరెస్టు పర్వతం ఎక్కిన మొదటి విజేత టెన్సింగ్ నార్కే మరణించారు. 8

**10 మే**

- క్రీ.శ. 1981లో భారత్ (ముంబాయి)లో తొలి డే/నైట్ వన్డే మ్యాచ్ జరిగింది.

**15 మే**

- క్రీ.శ. 1803లో గోదావరి నదిపై ఆనకట్ట నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా మిగిలిపోయిన ఆర్థర్ కాటన్ జననం.

# NOT OF WORKS, BUT OF GRACE /Ephesians 2:9

| | |
|---|---|
| Acts 15:11 | We believe that we are all saved the same way, by the special favor of the Lord Jesus. |
| Acts 18:27 | Appollos had been thinking about going to Achaia, and the brothers and sisters in Ephesus encouraged him in this. They wrote to the believers in Achaia, asking them to welcome him. When he arrived there, he proved to be of great benefit to those who, by God's grace, had believed. |
| Romans 3:24 | Yet now God is his gracious kindness declares us not guilty. He has done this through Christ Jesus, who has freed us by taking away our sins. |
| Romans 4:16 | So that's why faith is the key! God's promise is given to us as a free gift. And we are certain to receive it, whether or not we follow Jewish customs, if we have faith like Abraham's. For Abraham is the father of all who believe. |
| Romans 11:6 | And if they are saved by God's kindness, then it is not by their good works. For in that case, God's wonderful kindness would not be what it really is-free and undeserved. |
| Galatians 3:18 | For if the inheritance could be received only by keeping the law, then it would not be the result of accepting God's promise. But God gave it to Abraham as a promise. |
| Ephesians 2:5 | That evden while we were dead becuase of our sins, he have us life when he raised Christ from the dead. (It is only by God's special favor that you have been saved!) |
| Ephesians 2:8 | God saved you by his special favor when you believed. And you can't take credit for this; it is a gift from God. |
| 2 Timothy 1:9 | It is God who saved us and chose us to live a holy life. He did this not because we deserved it, but because that was his plan long before the world began - to show his love and kindness to us through Christ Jesus. |
| Titus 3:4-7 | But then God our Savior showed us his kindness and love. |

He saved us, not because of the good things we did, but because of his mercy. He washed away our sins and gave us a new life through the Holy Spirit.

He generously poured out the Spirit upon us because of what Jesus Christ our Savior did.

He declared us not guilty because of his great kindness. And now we know that we will inherit eternal life.

**జీవజలములు మినిస్ట్రీ అధినేత రెవ. ఎ. షాలేమ్ ఇశ్రాయేలు (విశాఖపట్నం) వారి సౌజన్యంతో....**

# చాకిరేవు

-ఎడిటర్

విశాఖలోనే కాదుగాని అన్నిచోట్లా సేవకులమని చెప్పుకుంటున్న వారి కుటుంబస్థులెందరికో అసలు క్రీస్తుసేవంటే ఎంటో తెలియదు. లేఖనాలు ఎరిగితేనే కదా సేవంటే ఎంటో తెలిసేది. ఎందరో సేవకుల పిల్లలకు బైబిలు అలంకారప్రాయమే. వాక్యం చెప్తున్నప్పుడు వింటున్న వారి ధోరణిని గమనిస్తే ఆశ్చర్యమేస్తుంది. బోధకుడేదో చెప్తున్నాడు మనకెందుకులే అన్నధోరణే అనేక కాపర్ల పిల్లల్లో కన్పడుతుంది. కొందరి పిల్లలైతే మందిరాల్లో అసలు కనబడరు. క్రైస్తవ పండగలు? పుట్టినరోజులు తదితర దినాల్లో మాత్రం ప్రత్యక్షమై తమ అధిక్యత? (అసలు ఉందో లేదో కూడా తెల్సుకోరు) ఇతరులకు కన్పడాలనే భ్రమతో అటుఇటు తెగ తిరుగుతుంటారు. వాక్యం చదమన్నా, ఏదైనా వివరించమన్నా వీరికి చెమటలు పట్టేస్తాయి. అదే లోకం కోసం, లోకపు విజ్ఞానం కోసమైతే వీరు అనర్గళంగా మాట్లాడేస్తారు. అది వీరి తప్పా? లేక వీరి కన్నవారైన సేవకుల తప్పా? అని ఆలోచిస్తే ముమ్మాటికి వీరి కన్నవారైన సేవకులదేనని ఇట్టే చెప్పొచ్చు. ఎందుకనగా సేవకులైన వీరెంతసేపూ పిల్లలదగ్గర లోకంలో ఉన్న గొప్పవారికోసం, వారి చదువులకోసం, ఆస్తులు అంతస్తులతో కూడిన వారి జీవన విధానాలను గూర్చియే మాట్లాడుతారు. అవి చిన్ననాటి నుండి వింటున్న వారి హృదయాలు వాటితోనే నిండుకొంటాయన్నది సహజాతిసహజం. తద్వారా పిల్లలైన వారు ఎదుగుతున్న కొలదీ తండ్రులు క్రీస్తుపేరున సంపాదిస్తున్న ఆస్తులయందు, వాటి ద్వారా జరుపుకోగల సొంతకార్యాలయందు మాత్రమే ఆసక్తి కనబరుస్తుంటారు. క్రీస్తుతో వీరికేపని లేనట్లుంటాయి వీరి ప్రవర్తనలు చూసేవారికి. **భార్యా, బిడ్డలు ఇట్టి విధంగానున్న సేవకుడు లోకంలో ఎంతటి ఘనుడుగా గుర్తింపబడినను ప్రభువు దృష్టిలో వ్యర్థుడే. లేఖనాల్లో వ్రాయబడిన ఏలీ వంటివాడే.** సేవకులెలా ఉన్నారని కాదు గాని వారి భార్యాబిడ్డలు ప్రభువునందెలా ఉన్నారో గమనించాలి. బాగుంటే మేలు. లేకపోతే వారే సరిచేసుకోవాలి సుమా! అంతేగాని నేనో గొప్పసేవకున్ని, బోల్డంత సంపాదించాను, సంఘానికెందరో వస్తుంటారు ఏ కోదువా లేదని భ్రమించరాదు. కొదువ యేసేనని గ్రహించుటే ప్రాముఖ్యం. దేవునిలో (వాక్యంలో) భార్యా బిడ్డలు ఎంతగా ఎదిగితే అంతగా సమాధానం మన కుటుంబాల్లో వెల్లివిరుస్తుందని గ్రహించుకుందాం. సేవకులైన వారు ఏమీ లేనివారైనను, ఎక్కువ చదువులేకున్నను దేవుని దయతో అన్ని విధాలా ఆశీర్వదించ బడుతున్నారు. ఈ విషయం ధనం కల్గిన తర్వాత మరచిపోతున్నారు. **పిల్లలు ఉన్నత చదువులు చదివితేనే లోకంలో ఆశీర్వాదంగా జీవిస్తారనే భ్రమలో పడిపోతున్నారు.** ఉన్నత చదువులు చదువుట తప్పని మా అభిప్రాయంకాదు. చదువులే మమల్ని ఇంతటివారిని చేసాయా అన్నది అట్టి సేవకులు గ్రహించాలి. మనల్ని పెంచి, లోకంలో అద్భుతంగా పోషిస్తున్న క్రీస్తు మన పిల్లల్ని కాచి కాపాడి పోషించలేరా? అన్న ఆలోచన కలిగుండాలి. తమకు పెద్దగా చదువు లేకున్నా తమ పిల్లల్ని గొప్ప చదువులు చదివించగలిగేస్థితి గలవారనేకులు. అట్టి స్థితికి వారిని చేర్చిన యేసు వారి పిల్లల్ని కూడా మంచిస్థితిలోనే ఉంచగలరని నమ్మాలికదా. దేవునియందలి భయభక్తులతో పిల్లల్ని పెంచాలి. ప్రభువు శిక్షలోను, బోధలోను పిల్లల్ని పెంచాలని బైబిలే స్పష్టీకరిస్తుంది. అలా పెంచని ఏ సేవకులైనా, లోకంలో ఎంతటి ఘనులుగా కీర్తించబడుతున్నా వారు దేవుని దృష్టిలో (లేఖనాలప్రకారం) అవివేకులుగానే గుర్తించాలి. లోకంలో అట్టివారి సేవలిలా ఉంటాయి... గ్రూపులు కట్టేవారిగా, గ్రూపుకు నాయకులుగా,తమలాంటి వారైన ఇతర గ్రూపు నాయకులను కలుసుకొంటూ దేవుడిచ్చిన సమయాన్ని ఆయనకై వినియోగించరు. అనేక మందిచే ఛీదరించబడి, హాస్యాస్పదంగా ఎగతాళిచేయ బడతారు. తుదకు నాశనపాత్రులైపోతారు. జాగ్రత్త సుమా! విశ్వాసులెవరైనా పై కోవలోనున్న సేవకులతో సహవాసం కలిగిఉంటే జాగ్రత్తపడాలి. వారినే ఘనులుగా భావించి వారు చెప్పిందే గొప్పని భావించరాదు. లేఖనాలయందు ఏముందో ఎరుగుతూ క్రీస్తులో ఎదగాలి. తుదకు దేవుని చేరాలి.

★ **ఘనులైన వారియొద్ద పోయెదను వారితో మాట్లాడెదను, వారు యెహోవా మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎదిగినవారై యుందురుగదా అని నేననుకొంటిని.**

# నీ భార్యా బిడ్డలు క్రీస్తు సేవ చేయకుంటే నీవు, నీసేవ, క్రీస్తులో నీ జీవితం వ్యర్థమే!

ప్రియవిశ్వాసులూ! చదువబడిన వచనంలోవలే ఘనులన్పించుకొంటున్న వారి దగ్గరకు వెళ్లారనుకోండి ఇక అంతే సంగతులు. అటువంటి వారిని గూర్చి తర్వాత వచనంలో దేవుడు ఏమంటున్నారో కూడా చదవండి....

★ **అయితే ఒకడు తప్పకుండ వారు కాడిని విరిచిన వారు గాను, కట్లను తెంపుకొనినవారుగాను ఉన్నారు. తిరుగుబాటు చేసి బహుగా విశ్వాసఘాతకులైరి.....**

చదివారుగా వారినిగూర్చి. అదే యేసుని గూర్చయితే యేసుకాడి ఎంతో సుళువని, బహుతేలికని వ్రాయబడింది.దాన్ని విరిచే వారేనట పై కోవకు చెందిన సేవకులు. **దేవుడు విధించిన కట్లను తెంపుకొని నిర్భయంగా తమ తమ భోగాలయందు ఆసక్తి కలిగి జీవిస్తుంటారు.** అందువల్లే వారి భయం వారి భార్యా బిడ్డలకే ఉండదు. ఇక గుడ్డిగా వారిని మాత్రమే అనుసరించే సంఘస్థులకేం ఉంటుంది. ప్రభువునందు తోటి సహోదర సహోదరీలందరికి నా విన్నపమొకటే. మీ కాపరి లేక సేవకులెటువంటివారో లేఖనాల వెలుగులో పరీక్షించండి. దేవుని (వాక్యము) నందు వారి కుటుంబానికి ఏపాటి ఆసక్తి గలదో పరీక్షించు కొంటుండాలి. ప్రభువుకు మహిమగా లేకుంటే ప్రశ్నించండి. వారిష్టపడితే సరిచేయండి. ఇష్టపడకపోతే తీర్పు తీర్చి దేవునికి విడిచిపెట్టండి. దేవునియందలి భయభక్తులున్న కుటుంబం గల కాపరి లేక సేవకుని యొద్దకు వెళ్లేందుకు సంకోచించకండి. ప్రశ్నించుట సరికాదేమోననే అమాయకపు ఆలోచనలు మీకెట్టి పరిస్థితులలోను రాకుండునట్లు లేఖనాలయందు బలపడండి. కాపరి లేక సేవకుని కుటుంబస్థుల ప్రవర్తనను బట్టి ప్రభువులో వారేపాటి ఫలించిందీ ఇట్టే మీకు తెలిసిపోతుంది. కాబట్టి ఇకపైనైనా సేవకుల్ని, వారి స్థితిగతుల్ని గమనించి అంచనా వేయండి. వారెంతసేపూ పరుల మేలు కోరుతున్నారా లేక వారిని గూర్చి మాత్రమే ఆలోచనలతో దినమంతా గడుపు తున్నారాయని గ్రహించండి. **వారి సొంత కార్యాలను గూర్చి మాత్రమే ఆలోచించువారు మీగురించేమి ఆలోచించగలరు. ఇక ప్రభువు కార్యాలెలా చూడగలరు. క్రీస్తులో వారి కుటుంబాలను మలచ లేని సేవకుడనిపించు కుంటున్న వారెంతటివారైనా దేవుని దృష్టిలో వ్యర్థులేయని ప్రకటించండి.** అలా ప్రకటించువారందరికీ దేవుడే తగు సహాయం చేసి తన సేవలో వాడుకొని లోకన ఘనపర్చును. పై కోవకు చెందిన సేవకులను గూర్చి ఇంకో లేఖనం చూడండి...

★ **వీరు ఎన్నికలేనివారైయుండి యెహోవా మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎరుగక బుద్ధి హీనులైయున్నారు.**

విశ్వాసులూ మీ కాపర్ల విషయమై జాగ్రత్త సుమా!

తండ్రియైన దేవునిని, ప్రభువైన యేసుక్రీస్తుని ప్రతి దినం బైబిలు ప్రకారం ఎరుగుతూ కలిగి ఉన్న వారు తామెరిగింది, అది తెలియని ఇతరులకు తెలిపే క్రైస్తవులు... పరలోకం గురించే మాట్లాడతారు. తద్వారా ఈ లోక మహిమాశీర్వాదాలు వారి పాదాల చెంతకు చేరుతాయి. అలా చేయని వారు క్రైస్తవులనిపించు కొంటున్న వారే! వీరెంత సేపూ 'నరలోకం' గురించే మాట్లాడతారు. తద్వారా ఈ లోకరాజ్యాలు, వాటి మహిమ వీరిని పరిపాలిస్తాయి. వాటికి బానిసలై కుటుంబం తలో ప్రాంతానికి విడిపోవుటకు వీరే కారకులవుతారు. చివరకు వృద్ధాప్యంలో డబ్బున్నా... ఒంటరిగా ఏ దిక్కూలేని, ఏ సంతోషంలేని దుర్భర జీవితాలను గడుపుతుంటారు. బిడ్డలు, కోడళ్లు, అల్లులు, మనుమలు, మనుమరాండ్రు వీరికి ఎండమావుల్లాంటి వారే. అంతకు మించిన 'నరకం' వీరు చూసేది చావు తర్వాతే. కుటుంబం దేవునిలో (వాక్యంలో) పెరగనప్పుడు ఎవరికైనా ఇట్టి జీవితం 'ఉచితంగా' సంక్రమిస్తుంది. దేవుడు ప్రేమాస్వరూపి. మీ జీవితం ఇలా ఉంటే వెంటనే దేవుని క్షమాపణ వేడండి. ఆయన సేవలో భాగస్తులవండి. అనేక మంది అక్కరగల సేవకులకు సహకరించండి. దేవుని ఆశీర్వాదమంటే ఎలా ఉంటుందో మీకు అప్పుడు తెలుస్తుంది.

**అవునా? కాదా?**

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు నమ్మలేని నిజాలు

ఇది 2000 సంవత్సరాల క్రితం బైబిలు గ్రంథంలోని క్రొత్త నిబంధన అనే రెండవ భాగంలో ఉటంకించబడిన ఉదంతం. ఒక బాలుడు ఒక కన్యకు దైవాత్మ శక్తితో పురుష సంపర్కం లేకుండా పుట్టాడు. జనానికి ఇది మింగుడుపడే లోపల బాలుడు ముప్ఫయ్యేళ్ల యువకుడయ్యాడు. దేవుడిని గురించిన రహస్యాలను, లోతైన వైదాంతిక సిద్ధాంతాలను, అటుపామర జనానికి, ఇటు మేథావి వర్గానికి వివరించడం మొదలుపెట్టాడు. వాళ్లకి సాయం చెయ్యమని ప్రభోధించాడు. దేవుడికీ, తమకీ, ఆత్మకూ బేధం లేదన్నాడు.

తండోపతండాలుగా జనం అతడిని వెంబడించారు. నాటి పాలకులకు భయం కలిగింది. "వీడు గాని పాలకుడు కాబోడు కదా'' అని గడగడలాడారు. "నాది ఈ లోక రాజ్యం కాదు, పరలోక రాజ్యం'' అని చెప్పినా వినలేదు. శిలువపై చంపేశారు. ఆయన మళ్లీ బ్రతికాడు. మనుషులందరూ చూస్తూ ఉండగా మేఘాలపై ఆశీనుడై ఆకాశంలోకి అంతర్ధానమయ్యాడు.

ఇప్పుడెక్కడున్నాడు? ఏం చేస్తున్నాడు. పుట్టడం, చావడం, లేవడం నిజాలేనా? అనుమానాలు తీరాలంటే మాకు వ్రాయండి. క్రొత్త నిబంధన ఉచితంగా పంపిస్తాం. చదవండి. తమాషాకి వ్రాసి తెప్పించుకుంటే నష్టపోయేది మీరే.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

### ఇస్లాం బోధకులు మరియు క్రైస్తవేతరుల్లో అనేకులు బైబిల్‌పై లేవనెత్తుతున్న

# ప్రశ్నలకు జవాబులు

**★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.**

కొందరు ఇస్లాం బోధకులు బైబిల్లో తప్పులంటూ అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అందులో కొన్నింటికి క్రీ.శ. 2010 'క్రైస్తవనాడు' పేపర్లలో జవాబులు ఇచ్చాం. వాటినే అనేకుల కోరికపై మరల ఈ పేపర్లో ఇచ్చాం. అవేగాక మా దృష్టికొచ్చిన అన్ని ప్రశ్నలకు జవాబులు వరుసగా ఇస్తాం. చదవండి... అనేకులచే చదివించండి... మీకు వీలున్నంతమట్టుకు మరనేకులతో పంచుకోవాలని కోరుతున్నాం. ఇస్లాం బోధకులేగాక క్రైస్తవేతరుల్లోను అనేకులు బైబిల్‌ను విమర్శిస్తూ, ప్రశ్నిస్తున్న ప్రతిదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలన్న నిర్ణయం 'క్రైస్తవనాడు' కలిగుంది. ప్రతి ప్రశ్నకు లేఖనానుకూలంగా తిరిగి ప్రశ్నించలేని విధంగా జవాబులిస్తూ అందర్నీ ఆయత్తపర్చడమే 'క్రైస్తవనాడు' ఆశయాల్లో ఒకటి. ఈ జవాబులు క్రైస్తవులందరికి చేరాలంటే ఒక్కక్రైస్తవనాడుకే సాధ్యం కాకపోవచ్చు, అందువల్ల పాఠకులందర్నీ ఈ విషయంలోనూ ఎప్పటివలే సహకరించాలని కోరుతున్నాం. - క్రైస్తవనాడు.

**ప్రశ్న : వ్యభిచారం చేస్తూ పట్టబడిన స్త్రీని యేసు రాళ్లతో కొట్టలేదు కాబట్టి ఆయన ధర్మశాస్త్రాన్ని నెరవేర్చక ఉల్లంఘించారు. జనసమూహంలో అందరూ పాపం చేశారు కాబట్టి ఆమెను రాళ్లతో కొట్టలేదు. మరి, యేసు కూడా కొట్టలేదంటే దానిక్కారణం ఆయనా పాపం చేశారా లేదా? ధర్మశాస్త్రాన్ని కొట్టి వేయుటకు రాలేదని, నెరవేర్చుటకే వచ్చానన్న ఆయన మాటనే ఆయన తప్పి అబద్ధికుడయ్యారా లేదా? ఇదీ ఇస్లాం బోధకుల ప్రశ్న.**

***జవాబు :*** ప్రభువునందు ప్రియులకు!

బైబిలు చదువునప్పుడు ప్రతి అక్షరం జాగ్రత్తగా చూచుకొని చదవాలి. అక్షర దోషం అర్థాన్ని చంపుతుందని 'క్రైస్తవనాడు' మొదటినుంచీ చెబుతూనే ఉంది. అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే తెలుసన్న లేఖనం ప్రకారం బైబిలును ధ్యానించునపుడు ఎవరికైనా దేవుని ఆత్మ తోడుండాలి. అట్టివారు బైబిలునందు ఏ సందేహానికైనా, ప్రశ్నకైనా సరిగా ప్రత్యుత్తరమీయగలరు. వారు ప్రశ్నించినప్పటి సందర్భం, అక్కడ యేసు పలికిన మాటలు ఎలా ఉన్నాయో జాగ్రత్తగా చూద్దాం...

**★ ఆయన తలయెత్తి చూచి-'మీలో' పాపములేనివాడు మొట్టమొదటి ఆమె మీద రాయి వేయవచ్చునని వారితో చెప్పి....(పెద్దా, చిన్నా, ఎవరూ ఆమెను కొట్టలేదు. వెళ్లిపోయారు.) యేసు తలయెత్తి చూచి - 'అమ్మా' వారెక్కడనున్నారు? ఎవడును నీకు శిక్ష విధింపలేదా? అని అగిడినప్పుడు, ఆమె-లేదు ప్రభువా అనెను. అందుకు యేసు - నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి 'ఇకను' పాపము చేయకుమని ఆమెతో చెప్పెను.**

ప్రశ్న ఉత్పన్నమైన బైబిలులో సంఘటన పైన మీరు ఆసాంతం చదివారని నా నమ్మకం. యేసు పాపులను రక్షించడానికే ఈ లోకానికి వచ్చారు. శిక్షంచుట లోకంలో యేసే కాదుగాని అందరూ చేయగలరు. దైవ చిత్తమేమంటుంది? పాపి మారుమనస్సు పొందాలంటుంది. పాపాన్ని విడిచి పెట్టాలంటుంది. యేసులో సంపూర్ణ దైవత్వాన్ని పై లేఖనంలో చూడగలం. యేసు వారితో ఏమన్నారు?

'మీలో' పాపంలేనివాడు మొట్టమొదట రాయి వేయమన్నారు. ఎవరూ వేయలేదు. చిన్నవాని నుండి పెద్దల వరకు అక్కడున్న అందరూ వెళ్లిపోయారు. మరి అక్కడున్న యేసు కూడా ఆమెపై రాయి వేయకపోవుటకు కారణం.... 'మీలో' పాపంలేనివాడన్నారే గాని 'మనలో' పాపంలేనివాడు అనలేదు. 'మనలో' అని వారందరితో బాటు ఆయన్ను కూడా కలుపుకొని మాట్లాడితే, యేసు తప్పక ఆమె పై రాయి వేయాల్సిందే! కాని, ఆయనలా అన్లేదు. గమనించండి! అటువంటప్పుడు యేసు ధర్మశాస్త్రాన్ని అతిక్రమించిందెక్కడ? వారిని ధర్మశాస్త్రం ప్రకారం రాయి వేయమన్నారుగా? కాబట్టి ఆయన ధర్మశాస్త్రాన్ని అమలుపర్చారు. ఆయన రక్షించడానికే వచ్చానన్నారు. పాపియైన ఆమెను రక్షించారు. ఆయన అబద్ధికుడు కారు. ఆయన ఉన్నతత్వం వ్యభిచారిని 'అమ్మా' అని సంభోదించుటలోనే కన్పడుతుంది. మనలో ఓ వ్యభిచారిని ఎందరు అలా 'అమ్మా' అని పిలువగలరు! ఆలోచించాలి. ఆమెను 'అమ్మా' అని పిలుచుటలోనే కాదుగాని ఆయన వంశావళిలో కూడా పితరుల స్థానంలో వ్యభిచార స్త్రీని చూడగలం. వంశావళిలో పితరులస్థానంలో ఇచ్చిన విలువే తన బ్రతుకు కాలంలో కూడా యేసు వ్యభిచారిణికిచ్చారు. ఆమెను 'అమ్మా' అని సంబోధించి వ్యభిచారిణికి అమ్మ స్థానం కల్పించారు. అది దైవలక్షణం. లేఖన నెరవేర్పు. అట్టి లక్షణాలు సంపూర్ణంగా కలిగియున్న యేసు బైబిల్లో వ్రాయబడినట్లు దేవుని కుమారుడే సుమా! మాబోటి వారందరికి మార్గదర్శులే గాక పూజార్హులు కూడా.

---

**ప్రశ్న : యేసుక్రీస్తు సాధారణ ప్రవక్తా?**

***జవాబు :*** ఈ ప్రశ్న సాధారణంగా ముస్లిం సోదరుల నుండి వస్తుంది. వారు యేసుని ఓ ప్రవక్తగానే ఒప్పుకుంటారు. దేవుని కుమారునిగా ఒప్పరు. ఇందుకనుకూలంగా అనేక విధాలుగా తమ వాదనలు విన్పిస్తుంటారు. కరపత్రాలూ ముద్రించి పంచుతుంటారు. ఇంకొందరైతే ఈ విషయమై పుస్తకాలే వ్రాసారు. ఈ విషయంలో మనం వారిని తప్పుపట్టలేం! ఎందుకంటే వారికున్న గ్రంథంలో అలానే ఉన్నదేమో? అందునుబట్టే వారా విధంగా చెబుతున్నారేమో? అవి క్రైస్తవులమైన మనకు అప్రస్తుతం. మనకు ఆ విషయం సంబంధంలేనిది కూడా. ఎవరికి తెలిసిన సంగతులు వారు మాట్లాడగలరు. మనకైతే దేవుని జ్ఞానగ్రంథమైన బైబిలుందన్న పూర్ణనమ్మకం కలిగున్నాం. అదిచాలు! మన బ్రతుకులను మారుస్తూ దేవుని చెంతకు మనల్ని నడిపేందుకు అన్న విశ్వాసమూ మనం కలిగున్నాం. ఇక ఇతర మత విశ్వాసాల జోలికి మనమెందుకెళ్లాలి? దాన్ని రాజ్యాంగమూ ఒప్పదు! ఆలోచించాలి. అయినా ముస్లిం సోదరులు యేసుని గూర్చి చెడుగా చెప్పట్లేదుగా? మరెందుకు మనకు బాధ. వారు యేసుని గురించి ప్రవక్త అంటున్నారు. ప్రవక్తంటే లోకంలో ఉన్నవారితో సమానం కాదని, వారు దేవునికిష్టులని దేవుడు వారితో తన సంకల్పాలను బయల్పరుస్తారన్న విషయం వారికీ, మనకూ తెలుసు. కాబట్టి వారూ యేసుని గౌరవిస్తున్నారు. దూషించుట లేదన్నది గమనార్హం. అందునుబట్టి దేవునికి స్తోత్రం. వారు యేసుని సాధారణ ప్రవక్తన్నా, ప్రవక్తన్నా మనకేం సంబంధం? ప్రవక్తంటే ప్రవక్తే. అందులో సాధారణం లేక మరింకేదో ఉండదు. ఇది అందరూ గమనించాల్సిన అవసరం ఉంది. ఎవరైనా వారి గ్రంథాల్లోనున్న వాటిని బట్టి మాట్లాడుతుంటారు. ఆ గ్రంథంలో మంచిగా ఉంటే మంచిగానే మాట్లాడుతారు. అంతకు మించి మాట్లాడితే వారు మత ద్వేషులే అయ్యుంటారు.

**★ మత భేదములు కలిగించు 'మనుష్యునికి' ఒకటి రెండు మారులు బుద్ధి చెప్పిన తరువాత వాని విసర్జించుము**

పై వాక్యాన్ని బట్టి క్రైస్తవులం, దేవుని పిల్లలంగా 'సహోదరులము' అయిన మనం అట్టి వారిని మత భేదకులుగా భావించి, ఇతరుల గ్రంథాల్లో తల దూర్చుట తగదని చెప్పాలి. వారి గ్రంథాన్ని బట్టి మాత్రమే వారిని మాట్లాడమనాలి. అంతకు మించి ఎవరేం మాట్లాడుతూ బోధించినా అది చట్టవ్యతిరేకం. ఈ దేశ చట్టం అందుకనుమతించదు. అయితే ఎవరికైనా సందేహం లేక ప్రశ్నలుంటే ఆయా గ్రంథాలు గల వారిని ప్రశ్నించి అందుకు జవాబు తెల్సుకొనుట తప్పుకాదు. అలాగని చెప్పి ఆయా గ్రంథాలు పట్టుకున్న వారందరిని అడుగుట కూడా సమంజసంకాదు. ఆయా గ్రంథాల్లో నిష్ణాతులైన వారిని, బోధలతో అనేకులను ప్రభావితం చేస్తున్న వారినే అడగాలి. ఇది ప్రశ్నలేవనెత్తే ప్రతి వారికి వర్తిస్తుంది. ఇక యేసుని గురించి ముస్లిం సోదరుల గ్రంథంలో ఎలా ఉందో మనకనవసరం. మనం క్రీస్తుని నమ్మిన వాళ్లం. బైబిలు కలిగిన వాళ్లం. ఆ బైబిలునే ఎరుగుటకు ఈ జీవితం కాలం సరిపోతుందా?! అని నాకన్పిస్తుంది. ఇతరుల గ్రంథాలు చదివేందుకు సమయమెక్కడ? ఆలోచించాలి. అట్టి అవసరం నిజక్రైస్తవుల కుండదన్నది విజ్ఞులమాట. దేవుడు తన ఉచిత కృప చొప్పున తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మనకు రక్షణ కల్పించారన్నది బైబిలు భరోసా.

అందును బట్టియే మనం బైబిలు చదువుతూ దేవునిని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తును ఎరుగుతున్నాం. బైబిలు యేసుని దేవుని కుమారుడంటుంది. మనం అది నమ్మాలి, నమ్ముతున్నాం కూడా. యేసు పలికిన మాటగా ' ప్రవక్తకంటే గొప్పవాడు ఇక్కడున్నాడని' వ్రాయబడింది. ఆయనే స్వయంగా పలికినప్పటి ఆ సందర్భాన్ని బైబిల్లో చూడగలం.అందును బట్టి మనం ఆయన్ను ప్రవక్తకంటే గొప్పవాడని నమ్ముతున్నాం. అంతేగాక వ్రాయబడి మనకప్పగించబడిన వాటిని బట్టి సొలొమోను మహారాజు కంటే ఆయన గొప్పవాడని నమ్ముతున్నాం. దేవాలయము కంటే గొప్పవాడిక్కడ ఉన్నాడన్న యేసు మాటను బట్టి ఆయన్ను దేవాలయము కంటే గొప్పవాడని నమ్ముతున్నాం. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా వాదించినా, వివాదానికి ప్రయత్నించినా అది మతభేదములను పుట్టించి గలిబిలికి దారి తీస్తుంది. ఒక వేళ వాటిని తెల్సుకొనుటకే మేమలా అన్నాం అని వారంటే వారు బైబిలును బట్టియే ప్రశ్నించాలి. బైబిల్లోనైనా, మరే గ్రంథాల్లోనైనా లేక ఎవరైనా వ్రాసిన పుస్తకాలలోనున్నవైనా అసంబద్ధంగా ఎవరికైనా కన్పడితే ప్రశ్నించొచ్చు. తగిన జవాబు వారు ఆయా రచనలబట్టే ఇస్తారు. వారిచ్చిన వివరణలు ఆయా గ్రంథాల్లో ఉన్న మిగిలిన వాటితో సరిపోయాయో లేదోనని పరీక్షించొచ్చు. ఆ జవాబులను వారికి భిన్నమైన తమ గ్రంథాల్లోనున్న వాటితో సరిపోల్చకూడదన్న కనీస అవగాహన కలిగుండాలి. ముస్లింలైనా, క్రైస్తవేతరులైనా యేసుని గురించి అడిగిన ప్రశ్నలు బైబిలును బట్టియేనన్నది ఎక్కువగా వింటుంటాం. కాబట్టి ఆయా ప్రశ్నలకు సరియైన విధంగా సమాధానాలు మనం బైబిలును బట్టి ఇస్తే చాలు! ఉదా : నా కుమారుడు మంచివాడని నేను చెప్పింది నిరూపించుటకు ప్రక్కింటి నా స్నేహితుని కుమారుడు చెడ్డవాడని, మరింకేదోయని నేను చెప్పాల్సిన అవసరం లేదు. అందుకై నేను నా స్నేహితుని కుమారుని రోజుల తరబడి వెంటాడి వాడిలోని లోటుపాట్లను గమనించాల్సిన అవసరం అంతకంటే లేదు. నేనలా చేస్తే నా స్నేహితుడు నన్ను, నా కుమారుడిని ద్వేషిస్తాడే గాని గౌరవించడు. తుదకు మా స్నేహం వీడుతుంది కూడా. అందువల్ల యేసుక్రీస్తుని ప్రకటించేందుకు ఇతరుల గ్రంథాలను పరిశీలించి చదవాల్సిన అవసరం లేదు. అందున్న వారి తప్పొప్పులను ఎత్తి చూపుతూ... మా యేసులో అటువంటి తప్పులు లేవు అని చెప్పుట సమంజసం కాదు. అలా చెప్పినా ఎవరూ నమ్మరు. చెప్పిన వారి అవివేక మాటలను బట్టి తుదకు వారు యేసుక్రీస్తునే ద్వేషించగలరు! జాగ్రత్త సుమా.

**★..... నీకు 'అప్పగింపబడిన దానిని కాపాడి' అపవిత్రమైన వట్టి మాటలకును, జ్ఞానమని 'అబద్ధముగా' చెప్పబడిన 'విపరీత వాదములకును' దూరముగా ఉండుము. ఆ విషయములో 'ప్రవీణులమని' 'కొందరనుకొని' విశ్వాస విషయము తప్పిపోయిరి.**

(మిగతా ప్రశ్నలు - జవాబులు 8లో)

# ఎ.ఆర్. స్టీవెన్‌సన్ ఆధ్వర్యంలో సువార్త సంగీత పండుగలు



***మే 3, అడ్డురోడ్డు :*** విశాఖజిల్లా అడ్డురోడ్డు జంక్షన్‌లో క్రైస్తవ సంగీత దర్శకుడు, గాయకుడు ఎ.ఆర్. స్టీవెన్‌సన్ సువార్త సంగీత పండుగలు జరిపారు. ఈ పండుగల్లో మూడు దినాలు ముగ్గురు ప్రసంగీకులు బోధించారు. చివరి దినాన డా. బి. డేవిడ్ కిరణ్ కుమార్ వాక్యమందించారు. మూడు దినాలు ఆ ప్రాంతీయులను ఎ.ఆర్. స్టీవెన్‌సన్ సంగీతంతోను, డ్యాన్సులతోను ఉర్రూతలూగించారు. రాత్రి పదివరకు పాటలతోనే గడిపారు. ఆ తరువాత వాక్యానికి సమయమిచ్చారు. స్టేజ్‌పై ఎ.ఆర్. స్టీవెన్‌సన్ డాన్సు చేయుటయే గాక బోధకులతోను, కాపర్లతోను డ్యాన్సులు వేయించారు. ఆ డ్యాన్సులకు దీటుగా ప్రేక్షకులు డాన్సులతో అలరించారు. అడ్డురోడ్డు ప్రాంతీయులకు ఈ డ్యాన్సుల అనుభవం ఇదే తొలిసారని తెలుస్తోంది. మొత్తానికి పేరుకు తగ్గట్టుగానే సువార్తను సంగీతాలతోనే వినిపింపజేసామని ఎ.ఆర్. స్టీవెన్‌సన్ బృందం భావించింది. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత ఫెలోషిప్ కాపర్లు కొంతభారం వహించారని చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంపై అనేకులు అనేక రకాలుగా స్పందించారు. కొందరు మంచిగా స్పందిస్తే మరికొందరు మిశ్రమ స్పందన కన్పర్చారు. ఇటువంటి పరిచర్యలు బైబిల్లో గల లేఖనాలకు అనుకూలమా కాదా అన్న చర్చలు అక్కడ జరిగాయి. బైబిల్ ప్రకారం ఈ విషయాలపై ఓ వివరణ 'క్రైస్తవనాడు' ఇస్తే బాగుంటుందన్న కోరికను వ్యక్తపర్చారు. తప్పనిసరిగా తదుపరి సంచికల్లో ఇటువంటి కార్యక్రమాలను గూర్చిన వివరణను 'క్రైస్తవనాడు'లో పాఠకులు తప్పక చదువగలరు.









❖ న్యూజెర్సీ నగరంలో స్పూన్‌ల కోసమే ఒక మ్యూజియం ఉంది. అందులో అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి సేకరించిన 5400 చెంచాలున్నాయి.

❖ గ్రీస్ జాతీయగీతంలో 158 చరణాలున్నాయి.



❖ టూత్ బ్రష్‌ను 1498లో కనుగొన్నారట.

❖ ఏ దేశంలో చూసినా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ఆడవాళ్ల కంటే మగవాళ్ల సంఖ్యే ఎక్కువ.

❖ పెంపుడు కుక్కలు ఎక్కువగా ఉంది అమెరికాలో. ఆ తరువాత స్థానం ఫ్రాన్స్‌ది.

❖ చర్మంపై నలుపు, తెలుపు గోధుమరంగు... ఇలా మూడురంగులూ ఉండే పిల్లులను టార్టీస్ లేదా కాలికోస్ అంటారు.

❖ చంద్రుడిపై అడుగు పెట్టిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్‌ఆల్డ్రిన్ అక్కడ తిన్న ఆహారం... వేయించిన టర్కీకోడి మాంసం.



❖ అమెరికాలో ఉన్న డాక్టర్లలో 38శాతం భారతీయులే.

❖ శరీరంలో చెమట పట్టే భాగాల్లో ఒక చదరపు అంగుళంలో ఐదున్నర లక్షల బాక్టీరియాలు ఉంటే, పొడిగా ఉండే చోట కేవలం 13000 ఉంటాయి.

❖ వడ్రంగిపిట్ట ఒక్క క్షణంలో ఇరవై సార్లు ముక్కుతో పొడవగలదు.

❖ వెదురు గడ్డిజాతికి చెందినది.

❖ మనకున్న దుమ్ము చాలనట్టు ప్రతిరోజూ అంతరిక్షం నుండి పది టన్నుల దుమ్ము భూమిపై పడుతుందట.


❖ పూర్వకాలం నుంచి అందరికీ తెలిసిన వెజిటేరియన్ వస్తువు బఠాణీ.

❖ నెపోలియన్ యుద్ధ పథకం వేసేటప్పుడు ఇసుక డబ్బాలలో గీతలు గీస్తూ తన సైన్యానికి వివరించేవాడు.

❖ లెమన్ షార్క్‌కు రెండు వారాలకొకసారి పళ్లు ఊడిపోయి కొత్తగా పళ్లు వస్తుంటాయి. వాటికి సంవత్సరానికి ఇరవై నాలుగు వేల పళ్లు వస్తాయట.

❖ రోమన్ చక్రవర్తి కలిగ్యులా తన గుర్రాన్నే రాజ్యానికి సెనేటర్‌గా నియమించాడు. ఇలాంటి పనుల వలనే అతడు పిచ్చివాడుగా ముద్రపడిపోయాడు.

❖ అతిగా ఆందోళనలు లేని వ్యక్తులు నిద్రకు ఉపక్రమించిన తరువాత ఏడు నిమిషాల్లో నిద్రలోకి జారుకుంటారు.





❖ షార్క్‌లు ఎంత షార్ప్ అంటే - అవి ఒకటిన్నర కిలోమీటరు దూరాన ఉన్న రక్తపు చుక్క వాసనను కూడా పసిగట్టగలవు.

❖ ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ముప్పయి శాతం మంది సూయిసైడ్ నోట్ రాస్తున్నారట.

❖ చాలా దేశాల్లో పెళ్లిళ్లు సగటున వంద మంది అతిథుల మధ్య జరుగుతుంటే అమెరికాలో మాత్రం 175 మంది అతిథుల మధ్య జరుగుతుంన్నాయుట. ఈ సంఖ్య మనదేశంలో ఇంకా ఎక్కువే ఉంటుంది.

❖ విశ్వంలో మొత్తం పది బిలియన్లకు పైగా పక్షులున్నాయి.

❖ ప్రపంచంలోని ఒంటెల సంఖ్య 19 మిలియన్ల వద్ద ఆగిపోయింది. ఇప్పటి వరకు దాన్ని మించలేదట.



6వ పేజీ తరువాయి

## బైబిల్‌పై ప్రశ్నలు - జవాబులు

**ప్రశ్న: ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా ప్రభువా, మేము నీనామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు - నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును. (మత్త 7:22,23)**

**పై లేఖనాన్ని బట్టి యేసు పేరున పై చెప్పినవన్నీ చేయువారు క్రైస్తవులే గదా? వారందరు దేవున్ని పూజింపలేదు. యేసుని పూజించారు. అది దేవుని పద్ధతికాదు. కాబట్టే వారందరూ యేసుచే వెళ్లగొట్టబడుతున్నారు. నరకానికి పోతున్నారు. అందువల్ల తండ్రియైన దేవునినే ఎవరైనా పూజించాలని, యేసుకాదని గ్రహించాలి. అందుకు సాక్ష్యం పై లేఖనమే అంటూ సందేహించు వారికి ....**

***జవాబు :*** యేసును ఆరాధించినా లేక పూజించిన క్రైస్తవులను నరకానికి యేసే పంపుతారన్నది అవగాహనా రాహిత్యమే. బైబిలునందు దైవోద్దేశాలను సంపూర్ణంగా ఎరిగేందుకు అనేకచోట్ల ఉన్న అట్టి లేఖనాలను సమకూర్చి 'ఓక్రమంలో' పేర్చుకొని చదవాలి. అపుడే ఆయా అంశానికి సంబంధించిన దైవోద్దేశం ఏంటన్నది ఎవరైనా సుళువుగా అర్థం చేసుకోగలరు. ఇందుకు ఆధారం 'కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చును' అన్న లేఖనం. క్రైస్తవనాడు పాఠకులకు ఇది తెలిసిన సంగతే. యేసు సువార్త చేస్తూ సంచరిస్తున్న కాలంలోనే ఓ సంఘటన బైబిల్లో నమోదు చేయబడింది. అదేదనగా - శిష్యులాయన దగ్గరకొచ్చి ఎవరో ఒకడు నీ పేరున దెయ్యాలు వెళ్లగొడుతున్నాడని చెప్పారు. కాబట్టి ఆనాడే కాదు గాని నేడు కూడా ఎందరో యేసుకి సంబంధించిన గ్రంథం పట్టుకొని ఆయన్ను నమ్మని వారున్నారు. యెహోవానే నమ్మాలి యేసుని కాదన్న వారూ ఉన్నారు. అనేకుల బోధ క్రీస్తుదే కాని బ్రతుకు మాత్రం లోక సంబంధమే అయినా వారందరు అవసరానికి యేసుని గురించి మాట్లాడకుండా ఉండలేరు. ఈ కోవకు చెందిన వారు, ప్రవచించువారు (ఇట్టి వారెందరో వారి జీవితాల్లో జరిగే వాటినే ఎరుగలేకున్నారు) దెయ్యాలను వెళ్లగొట్టువారు (నిజంగా వెళ్లగొడతున్నారా?), అద్భుతాలను చేయువారు (నిజంగా అద్భుతాలు చేస్తున్నారా?) 'నరకానికి పోవుదురని' యేసు పలికిన లేఖనాన్ని బట్టి సుళువుగా చెప్పగలం. యేసుని నమ్మిన వారందరిని గురించి అక్రమముచేయు వారలారా నా యొద్దనుండి పొండి, నేను మిమ్మును ఎన్నడును ఎరుగను అని యేసు అనుటలేదు. 'అనేకులు' అని అక్కడ వ్రాయబడిందే గాని అందరినీ అనికాదు. అంటే కొట్లాదిగా గల క్రైస్తవుల్లో, క్రీస్తుని లేఖనాలప్రకారం ఎరుగక తమ బ్రతుకు తెరువు కోసం, జనంలో పలుకుబడికోసం వాడుకొన్న 'అనేకులను' గురించి యేసు అక్కడ మాట్లాడి వెళ్లగొడ్తున్నారని గ్రహించాలి. ఇంతకూ క్రైస్తవులైన వారందరూ చేయాల్సిందానికి దేవుడు 'ఓ క్రమం' ఏర్పరచారు. ఆ క్రమంలోనే తండ్రియైన దేవునిని, మన ప్రభువైన యేసుక్రీస్తు వారిని ఎరగాలి. వారిని కలిగి జీవించాలి. ఇతరులకు సాక్ష్యంగా మాదిరి చూపించాలి. అట్టి వారే నిత్యజీవానికి పాత్రులని యోహాను సువార్తలో చూడగలం. అలా 'ఓక్రమంలో' ఎరుగుతూ తామెరిగిన దాన్ని తెలియని వారికి తెలియజెప్పేవారే క్రీస్తు శిష్యులు. దేవుని ఆజ్ఞగా క్రైస్తవులకు ఇవ్వబడింది సువార్త ప్రకటించమని. సువార్తంటే యేసు జనన, మరణ, పునరుత్థానాలని బైబిలు చెప్తుంది. కాబట్టి సువార్త చేయుటే 'క్రమం'. సువార్త చేస్తుంటే దేవుడే ఆయా పరిస్థితులకు అవసరమైన అనేక సూచన క్రియలను చేసి తన వాక్యాన్ని బలపర్చుకుంటారన్నదీ బైబిలు భరోసానే. సువార్తను చేయక, ప్రవచిస్తామని కొందరు, దెయ్యాలు వెళ్లగొడ్తామని ఇంకొందరు, అద్భుతాలు చేస్తామని మరి కొందరు బయల్దేరుతున్నారు. ఇది లేఖన విరుద్ధం, కాబట్టే అట్టి వారెందరో తమ, తమ కుటుంబ సాక్ష్యాలను పోగొట్టుకొంటున్నారు. దేవుని ఉగ్రత 'అక్రమం' చేయు అట్టి వారిపై కుమ్మరించబడుట చూస్తున్నాం. దేవుడు ప్రతి దానికి ఓ 'క్రమం' ఏర్పరచారు. తుదకు తన ఉపదేశానికి కూడా ఓ 'క్రమం' ఏర్పరచి గొప్ప చేసెను అని లేఖనాల్లో వ్రాయించారు. కాబట్టి క్రీస్తుని అనుసరించే వారందరూ దేవుడేర్పరచిన క్రమమేదో ఎరిగి అందుకనుగుణంగా జీవించాలి. అంతకు మించి ఏం చేసినా, ప్రవర్తించినా 'అక్రమం' చేయువారి కోవలోకే చేరిపోయి నరకానికి జారిపోతారన్నది గుర్తెరగాలి.

యేసుక్రీస్తు న్యాయపీఠం ఎదుట మరణాంతరం నిలబడే ప్రతి క్రైస్తవులు ప్రభువా, నీ సువార్తను నెరవేర్చిన విధంగానే ప్రకటించామని చెప్పుకోగలగాలి. అంతేగాని సువార్త చేయక ప్రవచనాలు చెప్పాం, దెయ్యాలు వెళ్లగొట్టాం, అద్భుతాలు చేసాం అని దేవుడు మాత్రమే చేయగలిగినవి. ఆ మహిమ ఆయనకే చెందాలి. మేము చేసామని చెప్పుకొంటే నరకం ఖాయం. ఆ మహిమను ఆయనకే చెందనీయండి. అది మీరు పొందేందుకు ప్రయత్నించుట తగదు సుమా!

---

***ప్రశ్న :* యోహాను పాపక్షమాపణ నిమిత్తము, మారుమనస్సు విషయమై బాప్తిస్మమిస్తే యేసు ఆయనదగ్గర బాప్తిస్మం తీసుకున్నారు. అంటే యేసు పాపక్షమాపణపొందేందుకు, మారుమనస్సు కోసం తీసుకున్నారా?**

***జవాబు :*** యేసు బాప్తిస్మం తీసుకొనుటకు కారణం... నీతియావత్తు ఈలాగు నెరవేరాలన్నది మనకు తెలిపేందుకే. యేసుకు బాప్తిస్మం ఇచ్చుట యోహానుకు తగును. యోహాను పుట్టుకనుంచి పరిశుద్ధాత్మ పూర్ణుడని వ్రాయబడింది. స్త్రీలు కనినవారిలో యోహాను కంటే గొప్పవాడు లేడని ప్రభువే చెప్పారు. అందుక్కారణం... అనేకుల విమోచన క్రయధనంగా తన ప్రాణాన్ని ఇచ్చేందుకు వచ్చిన యేసుకే బాప్తిస్మం ఇచ్చాడు. అట్టి అవకాశం యోహానుకు మాత్రమే దక్కింది. అందుకే ఆయన స్త్రీలు కనినివారిలో గొప్పవాడయ్యాడు. ఇశ్రాయేలీయులను గద్దించాడు. ప్రభువుకోసం మార్గమును సిద్ధపరచుటకు, ఆయన త్రోవలు సరాళము చేయుటకు ఏర్పాటు చేయబడిన దేవుని ప్రవక్త యోహానే! ఇట్టి ఎన్నో ఆధిక్యతలుండబట్టే యోహాను స్త్రీలు కనిని వారిలో గొప్పవాడయ్యాడు. అందుకే తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుకు బాప్తిస్మం ఇచ్చేందుకు యోహానును నియమించారు. ఇన్ని ఆధిక్యతలున్న యోహానే యేసుని గూర్చి చెబుతూ నీ దగ్గర నేను బాప్తిస్మం పొందాలి అన్నాడు. నా కంటే గొప్పవాడు యేసు అని యోహాను ప్రకటించాడు. యేసు చెప్పులవారును కూడా ఇప్పేందుకు కూడా తనకు అర్హతలేదని ప్రకటించుకున్నాడు. దేవుని యెదుట తన్నుతాను తగ్గించుకుని మాట్లాడాడు. తాను తగ్గవలసిఉంది, యేసు హెచ్చవలసి ఉందని వినమ్రంగా ప్రకటించాడు యోహాను. కాబట్టి యేసు యోహానును 'కలుపుకొంటూ' మాట్లాడారు. నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట 'మనకు' తగియున్నదని యేసు యోహానుతో చెప్పారు. 'మనకు' అని యేసుతో సాటి జతపనివానిగా అన్పించుకోగలిగిన యోహాను ఎంత ధన్యుడో కదా! నాలో పాపంలేదని చెప్పగలిగిన ఒకే ఒక వ్యక్తి... దేవుని శక్తి యేసు మాత్రమేనన్నది గమనార్హం. యోహాను పరిశుద్ధాత్మను కలిగున్నవాడు. యేసే పరిశుద్ధుడు.. పరిశుద్ధాత్ముడు! కాబట్టే యోహానుకంటే గొప్పవాడినని యేసు చెప్పగలిగారు. లేఖనాల్లో ఏదో ఒక వచనం పట్టుకొని తప్పులు ఎంచజూచువారు గమనించాల్సిందొకటుంది. బైబిల్లో ప్రతి అంశానికి లేక ప్రతి విషయానికి సంబంధించిన వివరణా వాక్యాలు అనేక చోట్ల ఉంటాయి. అవి సమకూర్చి ఓ క్రమంలో చదివి గ్రహించాలి. అప్పుడే దైవోద్దేశాలు అవగతమౌతాయి. బైబిలు ఓ నవల్లా ఉండదు.. అర్థమవదు. అలా వుంటే ఎందరో కంఠోపాఠంగా మొదట్నుంచి చివరివరకూ అప్పగించే వారే సుమా! కొంత ఒకచోట మరికొంత మరో చోట వ్రాయించిన దేవుని ఉద్దేశ్యాలను మనమెరిగితేనే సంపూర్ణుల మయేందుకు ముందుకు సాగగలం.

**మరిన్ని ప్రశ్నలు వాటికి జవాబులు రాబోవు క్రైస్తవనాడు పేపర్లలో. తప్పక చదవండి.. చందాదారులై ప్రోత్సహించండి. అలాగే మీకున్న ప్రశ్నలైనా సందేహాలైనా విశాఖ కార్యాలయానికి వ్రాయండి.**

---

## గులకరాళ్లతో గ్రహశకలాలు దూరం!

***లండన్ :*** గులకరాళ్లు విసరడం ద్వారా... భూమి వైపు దూసుకొస్తున్న గ్రహశకలాన్ని దారిమళ్లించవచ్చని శాస్త్రవేత్తలు తేల్చారు. ఇంతకుముందు వేసిన ప్రణాళికల ప్రకారం... భూమిని ఢీ కొట్టకుండా ఒక గ్రహశకలాన్ని పక్కకు మళ్లించడానికి దానిపై ఒక ఇంజిన్‌ను ల్యాండ్ చేయడం; లేజర్లు, అద్దాలను ఉపయోగించి దాని ఉపరితలాన్ని ఆవిరిచేయడం వంటివి ఉన్నాయి. తాజాగా బ్రిటన్‌లోని స్ట్రాత్‌క్లైడ్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తల బృందం.. గోరు పరిమాణంలో ఉన్న 500 కిలోల బరువైన గులకరాళ్ల సమూహంతో 250 మీటర్ల వెడల్పున్న గ్రహశకలాన్ని 35 వేల కిలోమీటర్ల మేర అవతలకు జరపవచ్చని తేల్చింది.

## క్రైస్తవ ఛానళ్లలో... ఇలాగేనా చెప్పేది?

టివిల్లో ప్రశ్నలకు జవాబులిస్తున్నవారు, బోధిస్తున్నవారు ఇష్టానుసారంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు! ఇది అనేకమంది వాక్యాసక్తులకు, వాక్యంలో పట్టున్నవారికి బాధకలిగిస్తోంది. ఈ మధ్యే ఓ టి.వి. ఛానల్లో యెరూషలేమును పొగుడుతూ ఇలా అన్నారు. అవెంతవరకు లేఖనానుసారమో పాఠకులు ఆలోచించాలి.

**యెరుషలేము చూస్తే విశ్వాసం పెరుగుతుందన్నారు. ఒకసారి చూస్తే 100సార్లు బైబిలు చదివినట్లేనట.**

**ప్రతిక్రైస్తవుడు యెరుషలేము చూడాలట? అక్కడున్న గోడ దగ్గర ఏడ్వాలట? ఇదేం వివరణ! ఇది క్రైస్తవులను బలపరుస్తుందా లేక వెళ్లలేకపోయామన్న వేదనకు గురిచేస్తుందాయని ప్రశ్నిస్తున్న విశ్వాసులు ఉన్నారు.**


**పాఠకుల కోరికపై...** దుర్బోధలను, తప్పుడు వివరాలను ఇచ్చేవారిని ఇకపై ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. వారి ఫోటోలతో సహా వారి తప్పుడు బోధలను ప్రచురించి సత్యమేంటో నిర్ద్వందంగా తెలపనున్నాం. - బ్రదర్ వైకెయార్

సిద్ధపాటు

# ప్రపంచ ప్రార్థన దినం

27-05-2012

*మే 18, విశాఖపట్నం :* స్థానిక క్రైస్ట్స్ చర్చిలో 'ప్రపంచ ప్రార్థన దినం' (27-05-2012) కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విశాఖలోగల ప్రముఖ క్రైస్తవనాయకులు రెండోసారి కూడుకున్నారు. మొదటిసారి కూడుకొన్నది ప్రపంచ ప్రార్థన దినం జరిగే గాజువాక ప్రాంతంలో గల మన్నా చర్చిలో. ప్రపంచ ప్రార్థన దినం ఇదివరకెన్నడూ గాజువాకలో జరుగలేదు. అందువల్ల ఈ సారి గాజువాక ప్రాంతంలో జరపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి అందరూ తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ముగింపు ప్రార్థన రెవ. ఎ. రవిబాబు చేసారు. అందుకు సంబంధించిన చిత్రమాలికలే ఇక్కడ మీరు చూస్తున్నారు.


బిషప్ యం.ఎ. పాల్


బిషప్ యం.మోహనరావు


రెవ. పి. పీటర్


బిషప్ నక్కా కృపారావు


రెవ. ఎ. రవిబాబు


◄ క్రైస్ట్ చర్చిలో

► మన్నా చర్చిలో



# మారుటే నూతనత్వం!

– వై.ఎల్. రవిరాజు



నేటి క్రైస్తవులు ఏ పనికైనా 'దేవుని చిత్తం' అని అంటుంటారు. సమస్తం ఆయన స్వాధీనంలోనే ఉన్నాయని, సర్వసృష్టి దేవుని ఆధీనంలోనే ఉందని కూడా ప్రసంగాలు చేస్తుంటారు. గాని వారి జీవితాలు మాత్రం దేవుని చిత్తానికి బహుదూరంగా ఉన్నాయని వారి ప్రవర్తనబట్టే గ్రహించగలం. మాటల్లో ఉన్న దేవుని చిత్తం వారి ప్రవర్తనలో ఎందుకు లేదని ఆలోచిస్తే.... వారు చేస్తున్నదే దేవుని చిత్తం అని అనుకుంటున్నారే గాని దేవుని చిత్తం ఏమిటో తెలుసుకోలేకపోవడం వారి అజ్ఞానమే. దేవుడు తన జ్ఞానాన్ని క్రైస్తవులమైన మనకు ఇస్తే కొందరి అజ్ఞానాన్ని బట్టి తప్పు త్రోవలో వెలుతున్నారు. ఇది వారి జీవితాలకు శ్రేయస్కరం కాదు. ఇలా అనేకులు దేవుని ఉన్నతమైన మార్గం నుండి తొలగిపోయి దేవునిలో వ్యర్థులుగా బ్రతుకుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తద్వారా నరకానికి పాత్రులయేందుకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. అందువల్ల క్రైస్తవులుగా దేవుని నమ్మి బ్రతుకుతున్నవారు బహు జాగ్రత్త కలిగుండాలి.

**★ దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.**

దేవుని మార్గం ఎరిగి దానిని పరీక్షించి ఆ మార్గంలో నడిచేవారే దేవుని చిత్తాన్ని తెలుసుకున్నవారు. అలాగే మనం చేసే ప్రతి పని కూడా దేవునికి అప్పగిస్తే ఆయనే అన్నివిధాల సఫలం చేస్తారు. ఎందుకంటే ప్రతి విషయం కూడా దేవుని స్వాధీనంలోనే ఉన్నాయనుట నిస్సందేహం. సమస్త సృష్టిని తన స్వాధీనంలో ఉంచుకొని సక్రమంగా నడుపుతున్న దేవునికి మన జీవితాలను కూడా స్వాధీనం చేస్తే మన బ్రతుకులు సక్రమంగా ఉంటాయనుట నిస్సందేహం. ఇది అనేకమంది క్రైస్తవుల జీవితాల్లో జరిగిందే! ఉదాహరణగా బైబిల్లో యేసుక్రీస్తు, ఆయన శిష్యులు, పౌలు ఇలా అనేకులు తమ జీవితాల్లో దేవుని చిత్తం నెరవేర్చినవారే. అందుకు దేవుడు వారికి అంతులేని ఘనతను ఇచ్చారన్నది మనకు తెలిసిందే. వారి పేరు చెప్పకుండా బైబిలునుబట్టి తండ్రియైన దేవున్ని ఆయన కుమారుడైన యేసుక్రీస్తును గూర్చి ప్రకటించే అవకాశమే లేదు. అంతకన్నా గొప్ప మహిమ ఎవరికైనా ఉంటుందా? ఆలోచించాలి! కాబట్టి మన చిత్తాన్ని ప్రక్కనబెట్టి దేవుని చిత్తం మన జీవితాల్లో నెరవేరిస్తే మన జీవితాలు కూడా ఆశీర్వాదంగా మారుతాయన్నది నిర్వివాదం. *(మరో అంశంతో మరలా కలుస్తా..!)*

## తెలివవైనవారు

ప్రపంచంలో తెలివైనవారు ఎవరనుకుంటున్నారు..! ఇంకెవరు యూదులేనట. ఇది లోకంలో అందరూ ఒప్పుకుంటున్న నిజం. అందుకారణం తెలుసుకోవాలన్న కుతూహలం మీలో ఉంటే ఆగష్టు 'క్రైస్తవనాడు' ప్రత్యేక పేపరు వరకు వేచి ఉండాల్సిందే మరి!

# ఇంటింటా సువార్త... జరిగేనా?!

*మే 19, విశాఖపట్నం :* స్థానిక కల్వరి చర్చిలో ఇ.హెచ్.సి. (ఎవ్విరి హోమ్ క్రూసేడ్) కు సంబంధించి గెట్‌టుగెదర్ జరిగింది. బిషప్ ఎం.ఎ. పాల్ వాక్యమందించి వెళ్లిపోయారు. నెత్న్యా మినిస్ట్రీస్ అధినేత బిషప్ కె.ఆర్.సింగ్ అధ్యక్షత వహించి, కార్యక్రమాన్ని ఏ విధంగా దిగ్విజయం చేయాలో సూచించారు. సెంట్రల్ కమిటీకి సంబంధించిన నాయకుడు రెవ.విన్సెంట్ జకర్యా ఆధ్వర్యంలో ఈ కూడిక జరిగింది. కల్వరి చర్చివారు ఆతిథ్యమిచ్చారు. ఈ కార్యక్రమం మూనెల్లపాటు విశాఖలో జరుగుతుందని చెప్పుకున్నారు. అందుకు తమవంతు సహకారం అందించాలని అందరికీ తెలిపారు. కార్యక్రమంలో కాపర్ల మధ్య నాయకుల మధ్య విభేదాలు ఏర్పాడ్డాయి. అందుకు సంబంధించి కల్వరి చర్చి నాయకుడు మాథ్యూపీటర్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఇక్కడకు రాకముందే విభేదాలన్నీ సరిచేసుకొని రావాల్సిందని ఖండితంగా చెప్పారు. దీనిపై ఒక్కొక్కరు ఒక్కోలా తమ స్పందనను వెలిబుచ్చారు. ఏదేమైనా కార్యక్రమం బాగా జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. అనంతరం లంచ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం విశాఖలో జరిగి 18 సంవత్సరాలపైనే అయిందని తెలుస్తోంది. ఇప్పుడు జరుగబోయే ఈ కార్యక్రమం ఎలా జరగనుందో చూడాల్సిందే.





## అగ్ని బాధితులకు అండగా....

# క్రైస్ట్స్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్

**మే 2, తగరపువలస, విశాఖపట్నం :** తగరపువలస పరిసర ప్రాంతమైన నారాయణరాజుపేటలో అగ్ని ప్రమాదం సంభవించింది. అనేకులు నిరాశ్రయులయ్యారు. అనేకవిధాల నష్ట పోయారు. వారికి ఆదరణగా స్థానికంగా సేవ చేస్తున్న క్రైస్ట్స్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ నిలిచింది. మినిస్ట్రీ వ్యవస్థాపకులు బిషప్ యం. మోహనరావు దంపతులు బాధితులకు వస్త్రాహారాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం.ఎల్.ఎ. మరియు అవంతి విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్ పాల్గొన్నారు. తమకు అందిన సహకారాన్నిబట్టి నారాయణరాజు పేట గ్రామస్థులు బిషప్ యం. మోహనరావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎం.ఎల్.ఎ. అవంతి శ్రీనివాస్ మరియు బిషప్ యం. మోహనరావు దంపతులకు అభినందనలు తెలిపారు.




ఎం.ఎల్.ఎ. అవంతి శ్రీనివాస్, బిషప్ యం. మోహనరావు దంపతులు ▲

▼ బిషప్ యం. మోహనరావు దంపతులు మరియు స్థానిక నాయకులు




# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## జాతీయ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మైనారిటీలకు గల వివిధ పథకాలు



పాస్టర్ కె. సుందర్ రాజు

అర్హత : వాణిజ్య పరంగా పట్టణ వక్స్ ఆస్తుల అభివృధి సంస్థలు రుణాన్ని పొందవచ్చు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొందిన రుణానికి సహారుణ గ్రహిత, గ్యారంటీర్ గా వుండాలి.

వక్ఫ్ చట్టం 1995 క్రింద ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి.

ఎలా దరఖాస్తు చేసుకోవాలి: వక్ఫ్ సంస్థకు చెందిన ముతాపల్లి, మేనేంజింగ్ కమిటీ తమ ధరకాస్తును రాష్ట్ర వక్ఫ్ చట్టం 1995 క్రింద రుణానికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు, రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి కోరవలసి ఉంటుంది. దరఖాస్తు ఈ క్రింది అడ్రసుకు పంపాలి.

ది సెక్రటరీ
కేంద్ర వక్ఫ్ కౌన్సిల్
14–173, జామ్ నగర్ హౌస్
షాజహాన్ రోడ్, న్యూడిల్లీ –110001.

మరిన్ని వివరాలున్న
**'నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం'**
**పుస్తకం కావాలన్నా, పాస్టర్ సుందర్‌రాజుగారిని కలవాలన్నా....**
**పాస్టర్ కె. సుందర్‌రాజు**
**ఫౌండర్ & ప్రెసిడెంట్ : ఆల్ క్రిస్టియన్ రైట్స్, స్వర్ణముఖి నగర్ (తెట్టు), శ్రీకాళహస్తి - 517 644**

## నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పోరేషన్

లక్ష్యం: ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు మరియు పార్శీలు వంటి గుర్తించిన మైనారిటీల ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడం కార్పోరేషన్ ప్రధాన లక్ష్యం. దారిద్ర్య రేఖకు క్రింద ఉన్న మైనారిటీలకు స్వయం ఉపాధి, ఆదాయం, ఉత్పారక వ్యాపారాలను నెలకొల్పుకునేందుకు రాయితీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించడం కార్పోరేషన్ ప్రస్తుత కార్యకలాపాలలో ఒకటి.

పరిధి : రాష్ట్ర ప్రభుత్వాలు నామినేట్ చేసిన రాష్ట్ర పంపిణీ ఎజెన్సీల ద్వారా ఇక వైపు, మరోవైపు ప్రభుత్వేతర సంస్థల ద్వారా అంతిమంగా అబ్ధిదారులకు చేరేందుకు ఎన్ఎండిఎఫ్‌సికి రెండు చానల్స్ ఉన్నాయి. వ్యక్తిగత లబ్ధిదారులకు ఈ లక్షల వ్యయం వరకు ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేస్తారు. ప్రాజెక్టు వ్యయంలో 85 శాతం గరిష్ట పరిమితి మేరకు మినహాయింపు రేట్‌లో ఎన్ఎండిఎఫ్‌పి రుణాలను అందజేస్తుంది. మిగతా వ్యయాన్ని రాష్ట్ర పంపిణీ ఏజెన్సీలు మరియు లబ్ధిదారులు భరిస్తారు. రూ.2లక్షల మేరకు టర్మ్ రుణాలకు వడ్డీరేటు 7 శాతం కాగా, రూ. 5 లక్షల గరిష్ట మొత్తానికి 10 శాతం మైక్రో క్రెడిట్ పదకం క్రింద అబ్ధిదారునికి రూ. 10.000 చొప్పున ప్రభుత్వేతర సంస్థలు, స్వయం సహాయక బృదాల నెట్ వర్క్ ద్వారా సహాయం అభిస్తుంది. మైక్రో క్రెడిట్ పథకం క్రింద ఎన్ఎండిఎఫ్‌సి ప్రభుత్వేతర సంస్థల నుండి 4 శాతం వడ్డీరేటును స్వయం సహాయక బృందాల నుండి ఎన్‌జిఓలు 8 శాతాన్ని, స్వయం సహాయక బృందాలు లబ్ధిదారుడి నుండి 10 శాతాన్ని వసూలు చేస్తాయి.

**మరిన్ని వివరాలకు:**

జాతియ మైనారిటీ అభివృద్ధి ఆర్థిక కార్పోరేషన్

1. తైమూర్ నగర్, డి. 1996 ఎదురుగా, న్యూ ఫ్రెండ్ కాలనీ, న్యూడిల్లీ – 110065.

## అబద్ధాలాడుట రాజశేఖరరెడ్డికి, జగన్‌కే చెల్లు : వర్ల రామయ్య

155,156 జీవో లిచ్చి క్రిస్టియన్స్‌కి అన్యాయం చేసింది రాజశేఖరరెడ్డి కాదాయని ప్రశ్నించారు తేదేపా నాయకులు వర్ల.

దళితులకి 5,6కోట్ల రుణాలిచ్చి పారిశ్రామికవేత్తల్ని చేస్తానన్న వాగ్దానాలు చేసి ఎందర్ని పారిశ్రామికవేత్తల్ని చేసారో చెప్ప గలరాయని వర్ల రామయ్య ప్రశ్నించారు. అబద్దాలాడుట రాజశేఖరరెడ్డికి, జగన్మోహన రెడ్డికే చెల్లు అన్నారు వర్ల.

# మరనాత

అందరికీ 'మరనాత' ఈ మాట మీరనేకసార్లు వింటుంటారు. కొందరైతే దీన్నో ఊతపదంలా వాడతారు. అది చాలా తప్పు. ఈ పదానికి అర్థం తెలిసినవారెవరూ మరనాత అనే పదాన్ని వాడుటకు ఇష్టపడరు. ఇష్టపడకూడదు కూడా. ఆశ్చర్యంగా ఉందా..! అయితే వివరణ రాబోయే ప్రత్యేక సంచికలో చదవండి.

గమనిక : సమయాభావంవల్ల 2012 మే నెల రెండు పేపర్లు మరియు జూన్ 1-15 పేపరు కలిపి పాఠకులకు అందిస్తున్నాం. ఎప్పటివలే పాఠకులు సహకరించగలరు. రాబోవు రోజుల్లో సమయానికి అందించగలం. మా కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోమని కోరుతూ... -ఎడిటర్

# ఆరోగ్యసూత్రం నిద్రే!

- మధ్యాహ్నం నిద్రపోవడం మానివేయాలి. ఈ నిద్ర రాత్రిపూట నిద్రని దెబ్బతీస్తుంది.
- ప్రతి రోజు క్రమం తప్పకుండా కొన్ని ఆరోగ్యసూత్రాలను పాటిస్తే సక్రమమైన నిద్ర ఉంటుంది. ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ చేయడం, క్రమం తప్పకుండా యోగా చేస్తే శరీరం ఫిట్‌గా ఉండటమే కాకుండా సుఖంగా నిద్రపోవడానికి కూడా సహాయం చేస్తుంది.
- ఆడవారు ఇంటి పనులు చేసి ఎక్కువగా అలసిపోతుంటారు. ఇటువంటి వారు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి. దానివల్ల వారికి మంచి నిద్ర పడుతుంది.

# చేతులు మారిన CBCNC ఆస్తులు!

***మే 2, విశాఖపట్నం :*** విశాఖలోగల సిబిసియన్‌సి ఆస్తుల కోసం సుమారు రెండు దశాబ్ధాలపైగానే అనేక గ్రూపుల మధ్య వివాదాలు కోర్టుల్లో నడుస్తున్నాయి. ఏ గ్రూపుకు ఆ గ్రూపే ఆస్తులను కైవసం చేసుకొనేందుకు ప్రయాసపడుట విశాఖవాసులకు క్రొత్తేమీ కాదు. వీటిపై కోర్టుల్లో అనేక వ్యాజ్యాలు నడుచుటా తెలిసిందే. 2007లో జరిగిన గొడవలు మరువకముందే మరలా వివాదం తెరపైకి వచ్చింది. అయితే ఈ సారి సదరు ఆస్తులను విజయవాడ ప్రాంతానికి చెందిన రత్నాకర్ త్యాగరాజ్ (రత్నాకర్ హెగ్డే) మరియు శ్రీమతి జె. మాలిని త్యాగరాజ్‌లకు సుప్రీం కోర్టు అప్పగించింది. అందుకు సంబంధించిన హెచ్చరిక బోర్డులున్నాయి. లేడీస్ హాస్టల్ ఉన్న ప్రాంతంకూడా వారికి అప్పగించబడింది. ఆ సమయంలో ఆ హాస్టల్‌లో ఉన్నవారిని పోలీసుల సహాయంతో ఖాళీ చేయించారు. దీనిపై మిగతా గ్రూపులవారు రకరకాలుగా ప్రణాళికలేస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో ఆయా గ్రూపులవారు ఏం చేయనున్నారో చూడాల్సిందే. ఆస్తులు ఎవరికి దక్కనున్నాయెూ, కోర్టులు తీర్పు ఎలా ఇవ్వనున్నాయోనన్న ఉత్కంఠ ఆయా ఆస్తులపై లావాదేవీలను నెరపిన వారందర్లోనూ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లోపునే కొందరు తాము సిబిసియన్‌సి నాయకులమని చెప్పుకొంటూ ప్రస్తుత స్థల స్వాధీనదారులను కలిసి డబ్బులు దండుకోవాలన్న ఆలోచన కలిగున్నారని వినికిడి. తాము బాప్టిస్టు సంఘాల్లో నాయకులమని ప్రస్తుత స్వాధీనదారులకు తెలియజేసేందుకు తెగ తంటాలు పడుతున్నారని తెలుస్తోంది. దేవునిసేవకోసం ఆనాడున్న మిషనరీలచే ఇవ్వబడిన భూములు భవిష్యత్తులో ఇన్ని వివాదాలకు కారణమౌతాయని వారూహించి ఉండరు. ఇందుకు సంబంధించిన సంపూర్ణ వివరాలు తెలుసుకుందామన్న ఆసక్తి అనేకుల్లో ఉంది. ఆ ఆసక్తి తప్పక తీరుతుంది. ఏదేమైనా సేవకోసం ఇవ్వబడిన ఆస్తులు సక్రమ వినియోగంలోకి రావాలన్నదే సేవాపరిచర్య భారం కలిగియున్న అనేకమంది క్రైస్తవుల కోరికయైయున్నది.


లేడీస్ హాస్టల్లో ఉన్నవారిని ఖాళీ చేయిస్తూ ఆటోల్లో తరలిస్తున్న దృశ్యం.

### లోకంలో అమలయ్యేది దేవుని చట్టమే

## దేవుని చట్టానికి ఎవరూ అతీతులు కారు... కాలేరు!

❑ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై 'ఆధ్యాత్మిక విశ్లేషణ'

**ఇదిగో దేవుని తనకు దుర్గముగా నుంచుకొనక తన ధన సమృద్ధియందు నమ్మిక యుంచి తన చేటును బలపరచుకొనినవాడు వీడేయని చెప్పుకొనుచు వాని చూచి నవ్వుదురు. - బైబిల్**



ఒక పుస్తకంలో... అది బైబిలు రూపేణ ఉందన్నది మన సంపూర్ణ విశ్వాసం. ఆ చట్టానికెవరూ అతీతులు కారు.. కాలేరు. అందు తన మన తేడాలుండవు. పక్షపాతమేకోశానా ఉండదు. అంతా సమానమే. లోకస్థులందరూ ఆయన పిల్లలే. మన పిల్లలు తప్పుచేస్తే నాశనం అవమని కోరం. మార్పును ఆశిస్తాం. ఇది మన నైజం. రక్తమాంసాలు గల మనకే మన పిల్లలపై అంత ప్రేముంటే, ఆత్మయైన దేవునికి మనపై మరెంత ప్రేముంటుందో ఆలోచించాలి. ఆ ప్రేమను గ్రహించగలగాలి. ఆ ప్రేమ ఎంతుంటుందో మనం చెప్పలేం. అంతెందుకు దేవుడే చెప్పుకోలేకపోయారని బైబిల్లోగల ఈ వచనం నిర్ద్వందంగా తెలుపుతుంది.

**★ దేవుడు లోకమును 'ఎంతో' ప్రేమించెను.**

దేవునికి మనపై ఉన్న ప్రేమను బయల్పర్చాల్సివచ్చినప్పుడు అంత, ఇంత అని చెప్పక 'ఎంతో' అని అంతులేని ప్రేమను కనబర్చారు. బైబిల్లో గల ఆ వచనమే పైన మీరు చదివారు. దాన్ని మనం ఎలా వివేచించగలం? అందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లించుట తప్ప. అలాగే మన జీవన విధానం ఈ లోకాన సక్రమంగా సాగి తదనంతరం 'మనందరం' ఆయన చెంతకు చెరాలన్న ఆశను దేవుడు కలిగున్నారని బైబిలు స్పష్టీకరిస్తుంది. అందుకు మనకు 'దైవాపేక్ష' ఉండాలి. అందుకు విరుద్ధంగా 'ధనాపేక్ష' ఉంటే? 'దేవుని చట్టం' ఏమంటుందో ఓసారి చూడండి.

**★ మనమీలోకములోనికి ఏమియు తేలేదు, ...నుండి ఏమియు తీసుకొనిపోలేము. కాగా 'అన్నవస్త్రములు' గలవారమైయుండి వాటితో తృప్తిపొందియుందము. 'ధనవంతులగుటకు' 'ఆపేక్షించువారు' శోధనలోను, ఉరిలోను, 'అవివేకయుక్తములును' 'హానికరములునైన' 'అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను 'ముంచి' వేయును. ఎందుకనగా 'ధనాపేక్ష' సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి 'నానాబాధలతో' తమ్మునుతామే పొడుచుకొనిరి.**

ఆసాంతము చదివారుగా! **దురాశల్లో పడేస్తుంది ధనాపేక్ష. అది ఎరిగి అందులో పడితే నానాబాధలు పడతారంటోంది దేవుని మాట. తుదకు తమ్మును తామే పొడుచుకుంటారనీ చెబుతుంది. ఇప్పటికే ఎందర్నో అట్టివారిని చూచాం.** ఇప్పుడూ రోజుకో వ్యక్తిని గురించి వింటున్నాం. వారి జీవితాలను వారే జైలు పాలు చేసుకొనుటా చూస్తున్నాం. దేవుని చట్టం లోకాన అమలౌతుంది. ఎవరు ఔనన్నా మరెవరు కాదన్నా! దానికెవరూ అతీతులు కారు.. కాలేరు. అందువల్లే యేసుక్రీస్తు ఈ లోకాన ఉన్నప్పుడు ఇలా చెప్పారు...


**★ మీరు దేవునికిని సిరికిని దాసులుగా ఉండనేరరు.**

**★ ఏ సేవకుడును ఇద్దరు 'యజమానులను' సేవింపలేడు; వాడొకని ద్వేషించి యొకని ప్రేమించును, లేక యొకని అనుసరించి యొకని 'తృణీకరించును'; మీరు దేవునిని సిరినిని సేవింపలేరని చెప్పెను.**

ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాట కేవలం క్రైస్తవులకే కాదు. లోకానికంతటికి వర్తిస్తుంది. ఆయన విశ్వాధికారి. లోకం సుఖసంతోషానందాలతో ఉండాలంటే దేవుని చట్టాన్ని ఎరుగుతూండాలి. బ్రతుకులో ఆచరణలో చూపేందుకు కనీస ప్రయత్నం చేయాలి. అట్టివారిలోనే దేవుడుంటారు. వారు చేసే ప్రతి ప్రయత్నం ఫలవంతమౌతుంది. **ఫ్లాష్. ఈ పేపరు మీ చేతుల్లోకి వచ్చేటప్పటికే జగన్ జైలుకెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు.**

# రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

***హైద్రాబాద్ :*** రాష్ట్రంలో టీజీటీ (ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు) పోస్టుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 శాతం మార్కులు మినహాయింపును వర్తింపచేయకపోవడంపై వివరణ ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. టి.ఆర్. ప్రవీణ్‌కుమార్ అనే అభ్యర్థి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. టీజీటీ పోస్టుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 శాతం మార్కులు మినహాయింపు ఇవ్వాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ సిఫారసు చేసిందని పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. ఈ సిఫారసును రాష్ట్రప్రభుత్వం అమలు చేయలేదని నివేదించారు.



# కోర్టు ప్రాంగణాల్లో ఫోటోలు తీయడం నిషిద్ధం

రాష్ట్రంలోని న్యాయస్థానాల ప్రాంగణాల్లో ఫోటోలు తీయటాన్ని నిషేదిస్తూ గురువారం రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి కోర్టు ప్రాంగణంలో మీడియా లేదా ఇతర వ్యక్తులు ఫోటోలు తీసుకోవాలంటే జిల్లా జడ్జి అనుమతి పొందాల్సిందే. ప్రత్యేక పరిస్థితుల్లో న్యాయమూర్తి అనుమతితో మాత్రమే ఫోటోలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణాల్లో ఫోటోలు నిషేధిస్తున్నట్లు ప్రకటనలు కూడా జారీ చేయాలని తెలిపారు. ఈ ఉత్తర్వులు ఉల్లఘించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులను హైకోర్టు ఆదేశించింది.

# విశాఖ నుంచి విదేశాలకు... పాస్టర్ శివ లాజరస్ తొలి అడుగు!

❏ నాడు : హత్యకేసులో ఖైధీగా జైలుకు ❏ నేడు : క్రీస్తు పరిచర్యలో విదేశాలకు

❏ ఇదీ యాసిడ్ శివగా విశాఖలో పేరెన్నికగన్న రౌడీ షీటర్... కాదు కాదు... సువార్తికుడు మరియు పాస్టర్ శివ లాజరస్ జీవితం! ఆయన్నెరిగిన వారిచ్చే సాక్ష్యమిది!!



తమిళ్ మెథడిస్ట్ ఫెలోషిప్‌లో... ఈ చర్చిలో తమిళులే గాక తెలుగువారూ ఓ భాగమైయున్నారు. చర్చి కాపరి బ్రదర్ పల్లా సుదర్శనరావు (బులై క్టైటాక్)

మలేషియా, సింగపూర్లలో పాస్టర్ శివ లాజరస్ క్రీస్తు పరిచర్యా చిత్రాలు




ఎల్-షద్దాయ్ తెలుగు ఫెలోషిప్‌లో



తెలుగు లూథరన్ ఫెలోషిప్‌లో...



కౌలాలంపూర్ తెలుగు ఫెలోషిప్‌వారితో...



నోపాలి ఫెలోషిప్‌లో...



తెలుగు క్రై ఫెలోషిప్‌తో... కాపరి పాస్టర్ డానీ మోడి



సౌత్ ఏషియన్ ఇంటర్నేషనల్ ఫెలోషిప్‌లో...

పాస్టర్ ఆర్మ్ షోంగ్, బ్రదర్ డేవిడ్ ఇల్లూరి



తెలుగు మెథడిస్ట్ ఫెలోషిప్‌లో...

పాస్టర్ వంకా శివ లాజరస్.. 'క్రైస్తవనాదు' పాఠకులకు పరిచయస్థులే. మలేషియా, సింగపూర్లలోనున్న అనేకమంది తెలుగువారి కోరికపై ఆయా దేశాల్లో క్రీస్తును ప్రకటించేందుకు ఆయన వెళ్లారు. ఆయా ప్రాంతాల్లోనున్న అన్ని డినామినేషన్ల చర్చిల్లోను ప్రసంగించే అవకాశం వచ్చినందుకు ఆయనతోబాటు ఆయన సంఘస్థులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. విదేశాల్లో క్రీస్తును ప్రకటించేందుకు వెళ్ళే భాగ్యం కలిగినందుకు దేవుని స్తుతించారు. రానుపోను సొంత ఖర్చులతో ఇక్కడకు వచ్చిన తొలి సేవకుడు మీరేనని అక్కడున్నవారు తనతో చెప్పుటనుబట్టి ఆయన దేవుని మహిమపరిచారు. ఓ హంతకుడు క్రీస్తుకొరకు ఇంతలా మార్పుచెంది వాడబడుట మేము మొదటిసారి చూస్తున్నామన్నారట. అందుకు సంబంధించిన సాక్ష్యమున్న పుస్తకం 'జీవిత ఖైదీ : యధార్థగాధ' వారికి ఆశ్చర్యం కల్గించిందని పాస్టర్ శివ లాజరస్ 'క్రైస్తవనాదు'కు తెలిపారు. వీడ్కోలు చెబుతూ వారందరూ ఇకపై మీ ఖర్చులన్నీ మేమే భరిస్తామన్న వాగ్దానాన్ని చేస్తూ, మీకు వీలున్నప్పుడల్లా వచ్చి మమ్మల్ని బలపర్చాలన్నది ఆయా సంఘాలవారి కోరికట! పాస్టర్ శివ లాజరస్‌ను ఈ విధంగా దేవుడు వాడుకొంటూ బలపరుస్తున్నందుకు విశాఖలో ఆయన కాపరిగానున్న సంఘస్తులు, స్నేహితులు దేవునికి కృతజ్ఞతలు తెలిపారు.



దేవుని (వాక్యం) లో తాను దినదినం సరిచేసుకుంటూ.. ఎదుగుతూ, మాకు నేర్పుతుంటారు. అలాగే దేవునికి విరుద్ధంగా మాట్లాడేవారు ఎంతటివారైనా ఖండించి, వాదించి, సరిచేసి, సత్యాన్ని నిస్సంకోచంగా తెలియజేయుటకు ఎల్లప్పుడూ ముందుంటారు మా నాన్నగారు. ఆయనకు అన్నివేళలా చేదోడువాదోడుగా వెన్నంటే ఉంటూ, వారి అనుభవాలను మాకు తెలియజేస్తుంటారు మా అమ్మ. వివాహ జీవితంలో మరో సంవత్సరాన్ని వారికి దయచేసిన 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం.



కుమారులు స్వర్ణరాజ్ పాల్, ప్రభురాజ్ పాల్ తో అల్లుడు బ్రదర్ ఎ. ప్రేమ్ కుమార్ -శివలక్ష్మి దంపతులు



బ్రదర్ వై. ఎల్. రవిరాజు పెద్ద కుమారుడు



బ్రదర్ వై. ధనరాజు చిన్న కుమారుడు



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*